అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 08 ఆగష్టు 2024 పేజీలు : 04

# బిరబిరా పరుగులిడుతున్న కృష్ణమ్మ..!

-హంద్రీనీవా కాలువలో పరవళ్లు తొక్కుతున్న కృష్ణా జలాలు
-రాగులపాడు 8వ లిఫ్ట్‌లో ప్రారంభమైన నీటి పంపింగ్
-రెండు పంపులతో దాదాపు 565 క్యూసెక్కుల నీరు ఎత్తిపోత


రాగులపాడు లిఫ్ట్ నుండి కాలువకు విడుదలవుతున్న కృష్ణా జలాలు


లిఫ్ట్‌కు చేరుతున్న జిల్లా జలాలు

**ఉరవకొండ, ఆగస్టు 7 ప్రభాతవార్త**

రాయలసీమకు వరప్రసాదిని అయిన హంద్రీనీవా కాలువలో బిరబిరా కృష్ణమ్మ పరుగులిడుతోంది. ఉరవకొండ నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూరు మండలం రాగులపాడు గ్రామంవద్ద హంద్రీనీవా కాలువపై ఏర్పాటు చేసిన 8వ ఎత్తిపోతల పథకం పంప్‌హౌస్‌కు మంగళవారం చీకటి పడ్డాక నీరు చేరగా రాత్రి 10.30 గంటల సమయంలో 2 పంపులను ఆన్‌చేసి బెలుగుప్ప మండలంలోని జీడిపల్లి రిజర్వాయర్‌కు 565 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. నీటి మట్టం పెరిగేకొద్ది ఒక్కొక్కటిగా పంపులను ఆన్ చేయడం జరుగుతుందని అధికారులు చెబుతున్నారు. ఈనెల ఆగస్టు 1న కర్నూల్ జిల్లా మల్యాలవద్ద నుండి కాలువకు నీటిని విడుదల జరుగగా గత ఏడాది ఆగస్టు 16న నీటిని విడుదల చేశారు. కొన్ని సాంకేతిక కారణాలవల్ల ప్రస్తుతం పత్తికొండ నన్సురాలవద్దగల 7వ లిఫ్ట్‌లో కేవలం ఒక పంపు నడుస్తోందని రాత్రికి 4 పంపులు నడుస్తాయని అధికారుల ద్వారా తెలిసింది. రాగులపాడు లిఫ్ట్ నుండి ఆ నీటిని తోడి బెలుగుప్ప మండలంలోని 1.69 టీఎంసీల సామర్థ్యంగల జీడిపల్లి రిజర్వాయర్‌ను పూర్తి సామర్థ్యంలో నింపడానికిగాను కాలువకు వదులుతున్నారు. కాగా నీటి లభ్యత తక్కువగా ఉండటంతో బుధవారం సాయంత్రం నుండి ఒక పంపును ఆఫ్ చేసినట్లు అధికారులు తెలిపారు.


పంప్‌హౌస్‌లో పనిచేస్తున్న మోటార్ల దృశ్యం

**డిస్ట్రిబ్యూటరీలు, పిల్ల కాలువల నిర్మాణాలు చేపట్టని ప్రభుత్వం:**

హంద్రీనీవా కాలువకు గత 12 సంవత్సరాలుగా కృష్ణా జలాలు వస్తున్నా పెండింగ్‌లోవున్న డిస్ట్రిబ్యూటీరీలు, పిల్ల కాలువల నిర్మాణాలు పూర్తి చేయడంపై ప్రభుత్వాలు దృష్టి సారించకపోవడం విమర్శలకు తావిస్తోంది. కాలువలో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతుండటంతో కాలువ చుట్టుప్రక్కల భూములు కల్గిన వివిధ గ్రామాల రైతులు ఆ నీటిని వాడుకొని పంటలు పెట్టుకోవడానికిగాను లక్షలాది రూపాయలు వ్యయం చేసుకొని కాలువవద్ద మోటార్లు బిగించుకొని కిలోమీటర్ల చొప్పున పైప్‌లైన్లు వేసుకునే పనిలో నిమగ్నమవుతున్నారు. కాలువకు 2013 నుండి నీరు వస్తున్నా ఇప్పటి వరకు డిస్ట్రిబ్యూటరీ పిల్ల కాలువల వ్యవస్థ పూర్తి కాకపోవడంతో ఆయకట్టుకు అధికారికంగా నీటి విడుదల అంతంతమాత్రమేనని చెప్పాలి. అక్కడక్కడా ఆయకట్టుకు, చెరువులకు నీరు వెళుతుండగా

మిగతా 4లో....

# ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టం అమలుచేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్‌పి

**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 7 ప్రభాతవార్త**

ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టం అమలు పకడ్బందీగా జరగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం పౌరహక్కుల పరిరక్షణ, అత్యాచార నిరోధక చట్టంపై నిర్వహించిన జిల్లా స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా ఎస్‌పి మురళీకృష్ణతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు సంబంధించి క్షేత్రస్థాయిలో నెలకొన్న పరిస్థితులను సభ్యులు పరిశీలించి తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్‌సి, ఎస్‌టి కేసు నమోదు విషయంపై సంబంధిత స్టేషన్ సిబ్బందికి అవగాహన కల్పించే విధంగా శిక్షణా కార్యక్రమం నిర్వహించాలన్నారు. అనంతరం ఎస్‌పి మురళీకృష్ణ మాట్లాడుతూ జిల్లాలోని సమస్యాత్మక గ్రామ, మండల స్థాయిలో మీటింగ్‌లు ఏర్పాటు చేసి ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా ప్రజల కోసం, ప్రజల సంక్షేమం కోసం వెనుకబడిన వర్గాల కోసం తాము పనిచేస్తున్నట్లు వారికి తెలియచేస్తూ ఫ్రెండ్లీ పోలీసుగా మార్పులను తీసుకొస్తామన్నారు. కొన్నిచోట్ల డివిఎంఇ నెంబర్లు కొంత మంది అధికారులను కలవడానికి వెళ్లినప్పుడు మాకు రావాల్సిన గౌరవం దక్కడంలేదని పరిస్థితులు మాకే ఇలా వుంటే ఇక సామాన్య ప్రజలకు కలవడానికి కష్టతరంగా వుంటుందని ఎస్‌పి దృష్టికి తీసుకొచ్చారు. ప్రతి వ్యవస్థలో మంచి చెడు వుంటాయని డివిఎంసి సభ్యులుగా మీకు దక్కాల్సిన గౌరవం అందే విధంగా చూస్తామని ఇలాంటివి జరగకుండా చూస్తామన్నారు. జిల్లాస్థాయిలో మీకు అందుబాటులో వుంటానని ఇలాంటి విషయాలు మీరు ఫోన్ ద్వారా కానీ నేరుగా కలిసి తెలపవచ్చని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసులపై వెనుకబడిన వర్గాలపై దాడులు, భూ కబ్జాలు, వారికి సంబంధించిన సమస్యలపై సభ్యులంతా వివరించడం జరిగిందని ఈ విషయాలపై చర్యలు తీసుకునే విధంగా చూడాలని కలెక్టర్‌ను కోరారు. శింగనమలకు సంబంధించి 72 ఎస్‌సి, ఎస్‌టి కేసులు పెండింగ్‌లో వున్నాయని ఇంత వరకు వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని తన దృష్టికి వచ్చిన కొన్ని కేసులు అయితే ఇన్వెస్టిగేషన్ కూడా పూర్తి కాలేదని అన్యాయం జరిగిన ప్రతి ఒక్క బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఎస్‌పికి తెలియచేశారు. అలాగే జిల్లా స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు యల్లన్న, దాస్, ఇమామ్‌వలి మాట్లాడుతూ గత కొంతకాలంగా చాలా ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసులు విచారణకు నోచుకోలేదని, బాధితులు నిరాశ చెందుతున్నారని కేసులను విచారించాలన్నారు. పదోన్నతుల్లో అవకాశం కల్పించే విధంగా చూడాలని, ఎస్‌సి, ఎస్‌టి, బిసి గురుకుల పాఠశాలల్లో నాణ్యతతో కూడిన సదుపాయాలు కల్పించాలని కోరారు. జిల్లాలో శింగనమల, రాప్తాడు, బ్రహ్మసముద్రం మండలాల్లో స్మశానవాటికను ఆక్రమించడం జరుగుతోందని చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే కులాంతర వివాహం చేసుకునే వారికి ప్రభుత్వం నుండి అందే పారితోషకాలు త్వరితగతిన అందే విధంగా చూడాలని సభ్యులు కోరారు. ఈ సమావేశంలో డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, ఆర్డీఓలు ఇన్‌చార్జ్ వసంతబాబు, రాణిసుస్మిత, సి.శ్రీనివాసులురెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, డిటిడబ్ల్యుఒ రామాంజనేయులు, కలెక్టర్ ఏఒ మారతి, జిల్లా ఉపాధి కల్పన అధికారి కళ్యాణి, డిఎంహెచ్ఒ డాక్టర్ ఈబి.దేవి, డిఎస్‌పిలు, జిల్లా స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు బిసిఆర్ దాస్, యల్లన్న, రమణ, వరలక్ష్మి, చిరంజీవి, శివకుమార్, ఇమామ్‌వలి, తదితరులు పాల్గొన్నారు.

# 78వ స్వాతంత్ర వేడుకలను విజయవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్, హాజరైన సంబంధిత శాఖల అధికారులు

**పుట్టపర్తి, ఆగస్టు 07, ప్రభాతవార్త**

రానున్న 78వ స్వాతంత్ర వేడుకలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ ఆదేశించారు. ఈ మేరకు బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక హాలు నందు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు చేయాల్సిన ముందస్తు ఏర్పాట్లపై సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్, ఎఎస్‌పి విష్ణు, డిఆర్ఓ కొండయ్యలతో కలసి అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌మాట్లాడుతూ, ఈ నెల 13వ తేదినాటికి జెండా వందనానికి కావాల్సిన ఏర్పాట్లు అన్ని పూర్తి చేయాలన్నారు. ప్రజా ప్రతినిధులు, స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలు, ఇతర అతిథులను వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానించాలని, త్రాగునీరు, మౌళిక వసతులు, మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి పథకాలకు సంబంధించి జిల్లాలో సాధించిన ప్రగతిని చాటిచెప్పేలా శకటాలు, ఎగ్జిబిషన్ స్టాళ్ళు ఏర్పాటు చేయాలని వివిధ శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అవార్డుల కోసం ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులు వివరాలు, ప్రతీ శాఖ నుండి ఒక్కరికి మాత్రమే అవకాశం కల్పించాలని సూచించారు. పాఠశాల విద్యార్థులో సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యుత్ అంతరాయం కలగకుండా తగిన ఏర్పాటుల చేసుకోవాలన్నారు. ఆగస్టు 15న అన్నక్యాంటీన్లు, ఈజీఎఫ్ డూయింగ్ బిజినెస్, మనబడి మన భవిష్యత్తులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో హెల్త్, ఎడ్యుకేషన్, ఐసిడిఎస్ తదితర సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై పలు సూచనలు చేశారు.

**విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి**

అర్హులందరూ ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీసత్యసాయి జిల్లాకలెక్టర్ టి.ఎస్.చేతన్‌సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పరిశ్రమలు, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్శభంగా సాంప్రదాయ వృత్తులు, చేతి వృత్తుల పనిచేసే వెనుకబడిన వర్గాల కోసం విశ్వకర్మ స్కీమ్ పేరిట రూ.15 వేల కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని, ఈ స్కీల్ 2023 నుండి 2028 వరకు 5 యేళ్ళపాటు అమలులో ఉంటుందన్నారు. గురుశిష్యుల వారసత్వ పరంపరనుప్రోత్సహించి సాంప్రదాయ పనిముట్లనుచేతులను ఉపయోగించే చేసే కళాకారుల కటుంబ ఆధారిత వృత్తులను బలోపేతం చేయడం ఈ పథకం ముఖ్యఉద్దేశ్యమన్నారు. విశ్వకరమ్మ యోజన ద్వారా ఎవరికి లబ్ధి చేకూరనుంది? ఏ వృత్తుల వారు ఈ పథకానికి అర్హులు జాబితా సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమలశాఖ జిఎం చాంద్‌బాషా, ఎల్‌డిఎం రమణకుమార్, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, గ్రామ,వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ శివారెడ్డి, మున్సిపల్ కమీషనర్ అంజయ్య, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారిఖయ్యుం, గిరిజనసంక్షేమ అధికారి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సీపిఐ సీనియర్ నేత ఏం.వి.రమణ కన్ను మూత

- విలువల కోసం పరితపించారు - నేడు అంత్యక్రియలు

**అనంతపురం, ఆగస్టు 7 ప్రభాతవార్త బ్యూరో**

ఉమ్మడి అనంతపురం జిల్లా సీపిఐ సీనియర్ నేత మాలపాటి వెంకటరమణ (ఏం.వి.రమణ) (82) బుధవారం అనారోగ్యం మృతి చెందారు. గత వారం రోజుల నుంచి చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించడంతో తుది శ్వాస విడిచారు. నీతి నిజాయితీతో విలువల కోసం కమ్యూనిస్టు పార్టీలో పార్టీలో వివిధ హోదాల్లో పని చేశారు. నిరాడంబరమైన జీవితాన్ని కొనసాగుతూ ప్రజా సమస్యలు ముఖ్యంగా రైతు సమస్యలపై సిపిఐ తరపున ఎంవీ రమణ పని చేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. కళ్యాణదుర్గం తాలూకా బెలుగుప్ప మండలం వెంకటాద్రి పల్లి గ్రామంలో జన్మించిన కామ్రేడ్ రమణ విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు భావాజాలం పట్ల ఆకర్షితులై విద్యార్థి దశ నుంచే ఏ.ఐ.ఎస్.ఎఫ్‌లో చురుకుగా పని చేశారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు ఉద్యమానికి కన్వీనర్‌గా నాయకత్వం వహజంచారు. ఆ తర్వాత సిపిఐ అగ్ర నాయకులు స్వర్గీయ నీలం రాజశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం తాలూకా పార్టీ కార్యదర్శిగా పని చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులుగా ఆ తర్వాత జిల్లా పార్టీ కార్యదర్శిగా, రాష్ట్ర సమితి సభ్యులుగా, కంట్రోల్ కమిషన్ సభ్యులుగా ప్రస్తుతం రాష్ట్ర సమితి ప్రత్యేక ఆహ్వానితులుగా కొనసాగుతున్నారు. ఆయన నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఎన్నో ఆటుపోట్లు ఎదురైన మొక్కవోని ధైర్యంతో అనంతపురం జిల్లాలో పార్టీ ఉన్నతికి ఎంతో కృషి పార్టీ క్రమశిక్షణ గల నాయకునికి పార్టీలో గుర్తింపు పొందారు. కళ్యాణదుర్గం సిపిఐ నాయకులుగా పని చేసినప్పుడు పార్టీ బలోపేతం కోసం భూ పోరాటాలకు నాయకత్వం కామ్రేడ్ ఎంవి.రమణ వహించారు. కామ్రేడ్ సదాశివన్, నీలం రాజశేఖర్‌రెడ్డి, వి.కె.ఆదినారాయణరెడ్డి, పిఎస్.శర్మ, బంగి ఎర్రిస్వామిల నాయకత్వంలో గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతం కోసం పని చేసి వారి మన్నాలు పొందారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు సురవరం సుధాకర్‌రెడ్డితోపాటు ఉద్యమం పాల్గొన్నారు. కామ్రేడ్ రమణకు కుమారుడు, కోడలు, మనవడు, మనవరాళ్లు ఉన్నారు. వీరి అంతిమ సంస్కారాలు రేపు మధ్యాహ్నం నిర్వహిస్తాం అని ఆయన కుమారుడైన వేణుగోపాల్ తెలిపారు.


ఏం.వి.రమణ

**కామ్రేడ్ ఎంవి.రమణ మృతికి పలువురు సంతాపము..**

సిపిఐ సీనియర్ నాయకులు, జిల్లా కార్యదర్శి రమణ మృతి జిల్లా సిపిఐకి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యదర ఇశ కె.రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్, జిల్లా కార్యదర్శి సి.జాఫర్, జిల్లా సహాయ కార్యదర్శిలు పి.నారాయణస్వామి, సి.మల్లికార్జున, సిపిఐ సీనియర్ నాయకులు ఐదుకల్లు రవీంద్ర, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి.సంజీవప్ప, జె.రాజారెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు కేశవరెడ్డి, లింగమయ్య, బి.రమణయ్య, శ్రీరాములు, కళ్యాణదుర్గం తాలూకా కార్యదర్శి గోపాల్ తదితరులు కామ్రేడ్ రమణ మృతికి సంతాపము తెలిపారు.

# కార్యచరణ ప్రణాళిక తయారు చేయాలి

- జిల్లా అధికారులు జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చే లా చిత్తశుద్ధితో పోటీ స్ఫూర్తితో పనిచేయాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, సమావేశానికి హాజైన అధికారులు

**అనంతపురం, ఆగస్టు 7 ప్రభాతవార్త బ్యూరో**

విజన్ ఆంధ్ర-2047లో భాగంగా జిల్లా అభివృద్ధికి విజన్ అనంతపురం కార్యచరణ ప్రణాళిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. బుధవారం రాత్రి అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో ఈ నెల 5వ తేదిన ఏపి సెక్రెటేరియట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన కలెక్టర్స్ కాన్ఫరెన్స్‌పై వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 5వ తేదిన ఏపి సెక్రెటేరియట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలెక్టర్ స్‌తో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ వికసిత్ భారత్-2047కి అనుగుణంగా వికసిత్ ఆంధ్ర-2047 అనే విజన్ ప్లాన్‌ను సిద్ధం చేస్తోందని, అందులో భాగంగా జిల్లాలోని అన్ని శాఖల డిపార్ట్‌మెంట్ గురించి సంక్షిప్త వివరాలు, ప్రత్యేకత, 100 రోజుల యాక్షన్‌ప్లాన్, ఒక సంవత్సరం కార్యచరణ ప్రణాళిక, విజన్ 2047కు సంబంధించి రాష్ట్ర పిపిటిని అనుసరించి జిల్లా పిపిటిని తయారు చేసి గురువారంలోపు అందజేయాలన్నారు. ఇందుకు నోడల్ అధికారిగా సిపిఓని నియమించడం జరిగిందన్నారు. విజన్ 2047కు సంబంధించి ఆన్‌లైన్ పోర్టల్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆయా శాఖల జిల్లా అధికారులు జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చేలా పని చేయాలని, ప్రతి ఒక్కరూ పోటీ స్ఫూర్తిని తీసుకోవాలని, చిత్తశుద్ధితో, క్రమశిక్షణతో అందరూ పని చేయాలన్నారు. విజన్-2047కు సంబంధించి గురువారం నుంచి డైలీ రిపోర్టింగ్ మొదలవుతుందని, ప్రతిరోజు డైలీ రిపోర్టింగ్ చూడాలన్నారు. అధికారులకు పని తీరుపై స్పష్టత ఉండాలని, మండల అధికారులతో విజన్ డాక్యుమెంట్, మండల ప్లానింగ్ తయారు చేయించాలన్నారు. ఆయా శాఖల జిల్లా అధికారులు రాష్ట్రస్థాయిలోని హెచ్‌ఓడిలు వాట్సాప్ గ్రూపులలో పెట్టిన రిపోర్టులపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ముందంజలో ఉండేలా అధికారుల పనితీరు ఉండాలన్నారు. జిల్లాలో ఈ పంట రిజిస్ట్రేషన్‌పై పురోగతి చూపించాలని, సిసిఆర్‌సి కార్డుల మంజూరు మరింత పెంచాలన్నారు. పశుసంవర్ధక శాఖ పరిధిలో వ్యాక్సినేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎస్ఆర్ఈజిఎస్ కింద క్యాటిల్ సీసడ్స్ ఏర్పాటుపై శ్రద్ధ పెట్టాలన్నారు. ఉద్యాన శాఖ కింద అరటి, డ్రాగన్ ఫ్రూట్స్, ఇతర ఉద్యాన పంటల క్లస్టర్‌లని మరింత అభివృద్ధి చేయాలని, ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని మరింత పెరిగేలా చూడాలని, రైతులకు అవగాహన కల్పించాలన్నారు. హెచ్ఎల్‌సి, హెచ్ఎన్ఎస్ఎస్ పరిధిలో కాలువలను నింపుతామనే దానిపై ప్రణాళిక తయారు చేయాలని, తాగునీటి సమస్య రాకుండా చూసుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి ఉందని, వచ్చే వంద రోజుల ప్రణాళికపై అధికారులంతా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆయా శాఖల జిల్లా అధికారులు ప్రతి సోమవారం సాయంత్రం 30 నిమిషాలు ఆల్ ఇండియా రేడియో కార్యక్రమంలో రైతులు, ప్రజలకు ఫోన్ ఇన్ కార్యక్రమం ద్వారా అందుబాటులో ఉండి వారి సమస్యలకు పరిష్కారం చూపించాలన్నారు. జిల్లాలో అటవీ ప్రాంతంలో ప్లా ంటేషన్ మరింత పెంచాలని, అధికారులంతా ఫైళ్లను ఈ ఆఫీస్‌లోనే పంపాలన్నారు. ఇతర జిల్లాలకు చెందిన వారు జిల్లాలకు వచ్చి ఇసుకకు తీసుకెళ్తున్నారని, ఇది మంచిదని, జిల్లాలో ఎక్కడ అక్రమ ఇసుక మైనింగ్ జరగకుండా చర్యలు తీసుకోవాలని, కొత్త ఇసుక రీచ్‌లను గుర్తించాలన్నారు. పరిశ్రమ శాఖలో సింగల్ డెస్క్ పాలసీలో దరఖాస్తులను ఎలాంటి పెండింగ్ ఉంచకుండా పరిష్కరించాలన్నారు. ఆయా శాఖల పరిధిలో చేపట్టే ప్రణాళికలను వెంటనే తయారు చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, ఆర్డిఓ వసంతబాబు, ఎస్డిసి శిరీష, డిపిఓ ప్రభాకర్‌రావు, డిటిసి వీర్రాజు, సివిల్ సప్లయి డిఎం రమేష్‌రెడ్డి, డీఆర్‌డిఏ పిడి ఓబులమ్మ, ఎస్డిసి ఆనంద్, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎహెసాన్ భాషా, సిపిఓ అశోక్‌కుమార్, కలెక్టరేట్ ఏఓ మారుతి, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా.కిరణ్‌కుమార్‌రెడ్డి, డిసిహెచ్ఎస్ డా.పాల్‌రవికుమార్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మాణిక్యరావు, ఆర్అండ్‌బి ఎస్ఈ ఓబుల్‌రెడ్డి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, పిఆర్ ఎస్ఈ ప్రసాద్, డిఈఓ వరలక్ష్మి, పశు సంవర్ధక శాఖ జెడి సుబ్రహ్మణ్యం, జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప, డిఎస్ఓ శోభారాణి, సర్వే ఏడి రూప్లనాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిసి సంక్షేమ వసతి గృహాల్లో ఇన్‌చార్జ్ పాలన

- ఆరు నెలలుగా అందని బిల్లులు - తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేని స్థితిలో వార్డెన్లు




**కదిరి, ఆగస్టు 7 ప్రభాతవార్త**

విద్యార్థిని, విద్యార్థుల సంక్షేమం కోసం వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే విద్యాభ్యాసం కై ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలను రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసింది. అయితే విద్యార్థిని విద్యార్థులకు మూడు పూటల అన్నం పెట్టడానికి, మెనూ ప్రకారం వడ్డించడానికి హాస్టల్ వార్డెన్లు ముప్పు తిప్పలు పడుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్య తరగతి విద్యార్థు లకోసం కేటాయించిన వసతి గృహాల్లో విద్యార్థులతోపాటు హాస్టల్ వార్డన్లు 1వ తేదీ వస్తూనే అప్పులు సొప్పులు చేసే పరిస్థితి నెలకొంది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. సత్యసాయి జిల్లా వ్యాప్తంగా 57 బిసి సంక్షేమ వతి గృహాలు ఉండగా, అందులో 4,500 మంది ప్రీమెట్రిక్యులేషన్, 1000 మందికిపైగా పోస్టు మెట్రిక్యులేషన్ విద్యార్థులు హాస్టల్‌లో ఆశ్రయం పొంది విద్యను అభ్యసిస్తున్నారు. ఇందులో భాగంగా కదిరి ఎబిసిడబ్ల్యూ పరిధిలో బిసి సంక్షేమ వసతి గృహాలు 15 ఉండగా వీటికి ఐదు మంది వార్డెన్లు మాత్రమే పర్యవేక్షిస్తూ ఇన్‌చార్జ్ పాలన బలవంతంగా నిర్వహించే పరిస్థితి దాపురించినట్లు తెలిసింది. కదిరి డివిజన్ పరిధిలో 1100 మంది విద్యార్థులు ఆశ్రయం పొంది తమ విద్యను అభ్యసిస్తున్నారు. వీరికి ప్రభుత్వం నుంచి రావాల్సిన కాస్మోటిక్ చార్జీలు విద్యార్థులకు రాక మరోపక్క హాస్టల్ బిల్లులు మ ంజూరు కాగ వార్డెన్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి నెల నుంచి నేటి ఆగస్టు వరకు రావాల్సిన కాస్మోటిక్ బిల్లులు, ఇతర బిల్లులు రాక వార్డెన్లు పడే కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయి. విద్యార్థులకు మూడు పూటలా మెనూ ప్రకారం భోజన సౌకర్యాలు, ఇతర వసతి సౌకర్యాలు కల్పించడంలో పడుతున్న కష్టాలు అంతా ఇంతా కాదు. విధి లేని ఎటుపాలుపోలేని స్థితిలో కొంత మంది వార్డెన్లు బిల్లులు రాక మూడు నుంచి నాలుగు రూపాయల వడ్డీకి అప్పులు తీసుకొచ్చి హాస్టళ్లను నడుపుతూ నెట్టుకొస్తున్నట్లు ప్రభాతవార్త పరిశీలనలో తేట తెల్లమైంది. కదిరి ఏబిసిడబ్ల్యూ పరిధిలో ఉ న్న ఓడిసి, గౌనిపల్లి, జెకె పల్లి, కొండకమర్ల హాస్టళ్లకు-ఆంజినేయులు, నల్లచెరువు, తలుపుల, పట్నం హాస్టళ్లకు-లక్ష్మినారాయణ, తిమ్మమ్మ మర్రిమాను కదిరి బాలుర కళాశాల, కదిరి బిసి హాస్టళ్లను-జయరామిరెడ్డి, ఎన్‌పి కుంట, గాండ్లపెంట హాస్టళ్లకు-ఆంజినేయులు నాయక్, తనకల్లు, మిట్టపల్లి హాస్టళ్లకు కదిరి బాలికల హాస్టల్-షబానాలు పర్యవేక్షిస్తున్నారు. కేవలం 5 మంది హాస్టల్ వార్డెన్లు 15 హాస్టళ్లను పర్యవేక్షించాలంటే తలమీద ప్రాణం తోక మీదికి వచ్చినట్లుగా తీవ్ర మానసిక సంక్షోభానికి, ఒత్తిడికి గురై విధులు నిర్వర్తించే పరిస్థితి ఉంది. రాష్ట్ర బిసి సంక్షేమశాఖ మంత్రి సవితమ్మ సొంత జిల్లాలో హాస్టల్ వార్డెన్లు తీవ్ర అప్పుల ఊబిలోకి కూరుకుపోయి సకాలంలో బిల్లులు మంజూరు కాక, ప్రైవేటు వ్యక్తుల వద్ద చేసిన అప్పులు తీర్చ లేక మొహం చాటేస్తూ వారి నుంచి తప్పించుకు తిరిగే పరిస్థితులు నెలకొన్నాయి. తమ సొంత హాస్టళ్లలో ఉ న్న విద్యార్థులకు బిల్లులు చెల్లించలేని పరిస్థితుల్లో ఒక్కో వార్డెన్‌కు మూడు నాలుగు వసతి గృహాలు ఇన్‌చార్జ్‌లుగా విధులు కేటాయించడంతో తమపై మరింత పెనుభారం మోపినట్లు తెలుస్తోంది. కదిరి ఏబిసిడబ్ల్యూ పరిధిలో హాస్టల్ వార్డెన్లకు బిల్లులు రానివిషయమై సత్యసాయి జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి నిర్మల జ్యోతిని ప్రభాతవార్త సంప్రదించగా గత ఆరు మాసాలుగా బిసి హాస్టళ్లకు బిల్లులు రాని మాట వాస్తవమేనని, బిల్లులు బకాయిల సంక్షోభం రాష్ట్ర వ్యాప్తంగా నెలకొందన్నారు. ఈ బిల్లుల మంజూరు ప్రొసిడింగ్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ స్థాయిలో ఉన్నాయన్నారు. త్వరలోనే ప్రభుత్వం ఓటాను అకౌంట్ ప్రవేశ పెడుతుందని అప్పుతు తక్షణం అన్ని హాస్టళ్లకు బిల్లులు మంజూరు అవుతాయని ఆమె హామీ ఇచ్చారు.






## బి.ఎస్.ఎన్.ఎల్ టెలికాం సంస్థను సందర్శించిన డిప్లొమా విద్యార్థులు

**-బిఎస్ఎన్ఎల్ టెలికమ్యూనికేషన్స్ వ్యవస్థపై అవగాహన**

కళ్యాణదుర్గం, అగస్టు 7 ప్రభాతవార్త


విద్యార్థులకు కమ్యూనికేషన్ల వ్యవస్థపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మండలంలోని బోరంపల్లి పాలిటెక్నిక్ కళాశాలలో ఇ.సి.ఇ, ఎ.ఐ.ఎం, ఎల్ బ్రాంచుల్లో విద్యనభ్యసిస్తున్న పాలిటెక్నిక్ విద్యార్థులు సోమవారం కళ్యాణదుర్గం పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ టెలికమ్యూనికేషన్స్ సంస్థను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్‌కుమార్, అధ్యాపకులు దివ్య, కళ్యాణి,సుమన్‌బాబు, కార్తీక్‌లతో పాటు బిఎస్ఎన్ఎల్ ఎస్.డి.ఇ నారాయణ, జెఇలు రమేష్, తిప్పేస్వామిలు పాల్గొని విద్యార్థులకు బిఎస్ఎన్ఎల్ టెలికమ్యూనికేన్, నెట్‌వర్క్ సెట్టింగ్స్, ఫైబర్ అప్టిక్స్, డేటా సెంటర్‌లు ఎలా పనిచేస్తుందో సాంకేతిక అంశాలను సోదాహరణంగా వివరించి, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు టెలికమ్యూనికేషన్స్ పరిశ్రమ పట్ల అవగాహన కల్పించడం ఎంతో ఉపయోగమని పేర్కొన్నారు.

## నూతన తహశీల్దారుగా బాలకిషన్ బాధ్యతల స్వీకరణ

కంబదూరు, అగస్టు 7 ప్రభాతవార్త


బాధ్యతలు స్వీకరించిన దృశ్యం

కంబదూరు తహశీల్దార్ బాలకిషన్ కంబదూరు మండల నూతన తహశీల్దార్‌గా బాల కిషన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగారెవెన్యూ సిబ్బంది తహశీల్దారుకు ఘన స్వాగతం పలికారు. అనంతరం శాలువా, పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. తహశీల్దారు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామన్నారు. కార్యాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని సూచించారు.

## బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత..

శెట్టూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎం.ఈ.ఓ

శెట్టూరు మండలం చెరోలపల్లి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్‌డిటి మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు అరికడతాం ఆడ బిడ్డలనుకాపాడుకుందాం అనే కార్యక్రమం ఆర్‌డిటి మహిళా విభాగం టీం లీడర్ ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శెట్టూరు మండలం విద్యాధికారి శ్రీధర్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వము, స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా పని చేసినప్పుడే బాల్య వివాహ వ్యవస్థను రూపు మాపవచ్చని వారు తెలిపారు. అంతే కాకుండా అమ్మాయిలు తల్లిదండ్రులకు నమ్మకాన్ని ఇస్తూ చదువు మీద దృష్టి పెట్టి బాగా చదువుకోవాలని, ఉన్నత లక్ష్యాలను చేరుకోవడం కోసం మధ్యలో ఎదురయ్యే చిన్న చిన్న ఆకర్షణలను త్యాగం చేసినప్పుడే గొప్పవారు అవుతారని తెలియజేశారు. ఆర్‌డిటి మహిళా విభాగం టీం లీడర్ ఆదినారాయణ మాట్లాడుతూ.. ఆర్‌డిటి సంస్థ ప్రతి మండలంలో ప్రభుత్వ శాఖల సమన్వయంతో బాలల హక్కుల పరిరక్షణ కోసం ముందస్తు చర్యగా గ్రామ స్థాయిలో, పాఠశాలలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అందులో ముఖ్యంగా బాల్య వివాహాలు, లైంగిక వేదింపులు, మంచి స్పర్శ, చెడు స్పర్శ వలన కలిగే అనర్థాలను లగు చిత్రాల ద్వారా తల్లిదండ్రులకు, చిన్నారులకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాధమ్మ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విరీష లక్ష్మి, వైద్య సిబ్బంది సరోజ, అంజలి, జాన్సన్, హనుమంతరాయుడు, మహిళా పోలీసు శిరీష, చిన్నారులు పాల్గొన్నారు.

## వందశాతం ఓడియఫ్ గ్రామంగా తీర్చిదిద్దుదాం ఈఓపిఆర్‌డి వెంకట్‌నాయుడు

బ్రహ్మసముద్రం ఆగస్ట్ 07 ప్రభాతవార్త,


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మండలంలోని సంతే కొండాపురం గ్రామంలో ఈఓపి ఆర్‌డి వెంకట్‌నాయుడు సర్పంచ్ మల్లేల వనితమల్లికార్జున అధ్వర్యంలో వందశాతం ఓపియఫ్ ప్లస్ గ్రామం దిశగా ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరూ గ్రామంలో మరుగుదొడ్లను వాడాలని ఇంటి పరిసరాలలో శుభ్రంగా వుంచుకోవాలని అన్నారు.ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడేను పాటించి అంటువ్యాదులు ప్రబలకుండా చూడాలని అన్నారు.గ్రామాలలో సచివాలయ సిబ్బంది శానిటేషన్ చేయించాలని ప్రజలకు వివరించారు.అనంతరం మండలంలోని అన్ని పంఛాయితీల పంఛాయితీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించి గ్రామాలలో చేపట్టాల్సి న కార్యక్రమాలను వివరించారు.

## ఈ క్రాప్ బుకింగ్‌ను పారదర్శకంగా నిర్వహించండి తహశీల్దార్ సుమతి

బ్రహ్మసముద్రం ఆగస్ట్ 07 ప్రభాతవార్త,


కార్యక్రమంలో మాట్లాడుతున్న తహశీల్దార్

ఈ క్రాప్ బుకింగ్‌ను పారదర్శకంగా నిర్వహించాలని తహశీల్దార్ సుమతి అన్నారు.మండల కేంద్రంలోని ఆర్‌బీకేలో మండంలోని విఆర్ఓలు,అగ్రికల్చర్ అసిస్టేంట్‌లు,సర్వేయర్‌లతో ఏఓ సరిత నిర్వహించిన సమావేశంలో తహశీల్దార్ మాట్లాడుతూ రైతులు ఖరీఫ్‌లో సాగుచేసిన పంటలను ఈ క్రాప్ బుకింగ్ నిర్వహించడంలో విఆర్ఓలతో కలిసి పారదర్శకంగా ఈ క్రాప్ బుకింగ్‌ను నిర్వహించాలని అన్నారు.రైతులు వేసిన పంటలను రైతుల సమక్షంలో వారుసాగుచేసిన పంటలను భూమిపై పంటవేసివుంటేనే ఈ క్రాప్ బుకింగ్ చేయాలని బీడుభూములకు ఈ క్రాప్ బుకింగ్ నిర్వహిస్తే చర్యరు తీసుకొంటానని అన్నారు.అనంతరం డీప్యూటీ తహశీల్దార్ శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ కౌలురైతు కార్డులు మంజూరులో ప్రతిఒక్కరు రైతులను గుర్తించి మండలానికి ఇచ్చిన టార్గెట్‌ను పూర్తిచేయాలని అన్నారు.

## తహసీల్దార్‌కు సన్మానం...

డి.హీరేహాళ్, ఆగస్టు 07 ప్రభాతవార్త:


తహసీల్దార్‌ను సన్మానిస్తున్న తెదేపా నాకులు తిప్పేస్వామి బృందం...

నూతన తహసీల్దార్ అనిల్‌కుమార్‌ను తెలుగుదేశం పార్టీ నాయకులు తిప్పేస్వామి బృందం ఘనంగా సన్మానించారు. మంగళవారం డి.హీరేహాళ్ మండలంలోని కల్యం గ్రామానికి చెందిన తెదేపా తెమ్ముళ్ల మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్, డిప్యూటి తహసీల్దార్ బసవకుమార్‌లను మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారంకు ప్రజలకు మంచి సేవలు అందించి, మండల అభివృద్ధికి తోడ్పాటు అందించి సుపరిపాలనతో మండల ప్రజల మన్ననలు పొందాలని వారు తహసీల్దార్‌కు విన్నవించుకున్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో తెదేపా తమ్ముళ్లు పరిశుదప్ప గారి పరమేశ్వర్, పంచర్‌షాప్ గంగన్న, అనుమేష, హులికల్లు తిప్పన్న, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కేటిఎస్‌లో జాతీయ చేనేత దినోత్సవం

రాయదుర్గం రూరల్, ఆగస్టు 07 ప్రభాతవార్త:


అతిథులను సన్మానిస్తున్న దృశ్యం...

స్థానిక కేటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం కళాశాల చరిత్ర, అర్థశాస్త్రం మరియు ఎన్ఎస్ఎస్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.రఘురామమూర్తి మాట్లాడుతూ భారతదేశ శక్తివంతమైన చేనేత వారసత్వానికి నివాళులు అర్పించేందుకు ఏటా ఆగస్టు 7వ తేదీన జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. ఈ ప్రత్యేక రోజు నేత కార్మికుల నైపుణ్యాన్ని గుర్తిస్తుందని, దేశ సాంస్కృతిక మరియు ఆర్థిక ప్రకృతి దృశ్యంలో చేనేత వస్త్రాల ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుందని, ఇది దేశంపై చేనేత యొక్క సామాజిక-ఆర్థిక ప్రభావాన్ని హైలైట్ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం చేనేత కార్మికుల సహకారాన్ని గుర్తిస్తుందని, భారతదేశం యొక్క గొప్ప వస్త్ర వారసత్వాన్ని ప్రదర్శిస్తుందని, భారతదేశ సామాజిక-ఆర్థిక చట్టంలో చేనేత పరిశ్రమ ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచుతుందని పేర్కొన్నారు. భారతదేశపు పురాతన పరిశ్రమలలో ఒకటైన చేనేత రంగం దేశ సాంస్కృతిక గుర్తింపుకు కీలకమైనదన్నారు. అతిథులుగా విచ్చేసిన మాదిగొండే బసవరాజు, పలువురి ముకుందలను విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. పూర్వీకుల నుంచి వారసత్వంగావచ్చిన చేనేత వృత్తి అనుభవాలను గుర్తుచేసుకుంటూ బ్రహ్మ మానవులకు వస్త్రధారణ సౌకర్యం కల్పించిన కథా క్రమాన్ని వివరించారు. ప్రస్తుతం యువతకు వేలకు వేలు వెచ్చించి వస్త్రాల కొనడం తప్ప వాటి వెనుకనున్న నైపుణ్యాన్ని గుర్తించడం లేదని, వీరిలో చాలా మందికి మగ్గం, పట్టు, అంటే ఏమిటో తెలియదన్నారు. అనంతరం అతిథులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, యస్‌సిసి కోఆర్డీనేటర్ కిరణ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ దొడ్డ నాగప్ప, ఐక్యూ ఏసి కోఆర్డీనేటర్ పరీషా, అధ్యాపకులు బాలా నరసింహులు, బాబు, దేవదాసు, రఘు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ని సన్మానించిన జనసేన నాయకులు..

కణేకల్లు, ఆగస్టు 07 ప్రభాతవార్త:


తహసీల్దార్‌ను సన్మానిస్తున్న జనసేన నాయకులు...

బొమ్మనహాళ్ మండలంలో నూతన మండల తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన మునివేలుని జనసేన పార్టీ తరుపున, బొమ్మనహాళ్ మండల అధ్యక్షులు కురువ శివరాజ్, ఉపాధ్యక్షులు లోకేష్ రాయల్, మండల ప్రధాన కార్యదర్శిలు సిద్దిరాపురం మల్లికార్జున, కల్లుహోల రమేష్, బండూరు చిరంజీవి, కురువల్లి ప్రసాద్, శాంతికుమార్, నవీన్, రాజశేఖర్‌లు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు కురువ శివరాజు మాట్లాడుతూ బొమ్మనహాళ్ మండల వ్యాప్తంగా ఉన్న వివిధ రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు.

## ఎమ్మెల్యే అమిలినేని జన్మదినాన రక్తదానానికి విశేషస్పందన

**-రాష్ట్రవ్యాప్తంగా సాగిన రక్తదానంలో 2007 యూనిట్ల సేకరణ**

కళ్యాణదుర్గం, ఆగస్టు 7 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు జన్మ దినం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా సాగిన రక్తదాన శిబిరంలో అత్యధికంగా 2007 యూనిట్ల రక్తం దాతల నుండి సేకరించినట్లు ఎమ్మెల్యే కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.గతంలో ఎన్నడూలేని విధంగా ఎవరూ సేకరించలేనంతగా రక్తదాన కార్యక్రమాన్ని రెడ్‌క్రాస్ సొసైటీ అధ్వర్యంలో నిర్వహించడం ప్రశంసనీయమని పలువురు భావిస్తున్నారు. అంధ్ర, కర్నాటక ప్రాంతాలలోని ఎస్అర్ కన్‌స్ట్రక్షన్స్ శాఖల అధ్వర్యంలో సాగిన రక్తదాన శిబిరాల్లో కళ్యాణదుర్గంలో అత్యధికంగా 1118 యూనిట్లు, వైజాగ్ లంబసింగ్‌లో 95, భద్రాచలంలో 85, అనంతపురంలో 79,రంపచోడవరంలో 125,అరకులో 65, బళ్లారిలో 180, బెంగళూరులో 125, హస్సన్‌లో 135 యూనిట్లు సేకరించి రికార్డు సృష్టించారు. ఎమ్మెల్యే పట్ల ఉన్న అపూర్వ గౌరవానికి ఈ రక్తదానం నిదర్శమని, యువత స్వచ్ఛంధంగా పాల్గొనడం విశేషమని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. రక్తదానం చేసి ప్రాణాపాయంలో ఉన్న వారికి అందించే లక్ష్యసాధనలో సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## నిత్యావసరసరుకులు సక్రమంగా పంపిణీ చేయాలి

అమరాపురం, ఆగస్టు 7 ప్రభాతవార్త

మండలంలోని గౌడనకుంట, హనుమంతనపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన చౌకధాన్యపు డిపోను బుధవారం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గణేష్, మాజీ జెడ్‌పిటిసి నరసింహామూర్తి, టిడిపి సీనియర్ నాయకులు సన్నలింగప్ప, శివరుద్రప్ప, మండల ప్రధాన కార్యదర్శి గౌడనకుంట మాజీ ఎంపిపి కృష్ణమూర్తిలు ప్రారంభించారు. నూతన డీలర్‌గా ఎంపికైన తిమ్మప్ప ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో వుంటూ సక్రమంతా నిత్యావసరసరుకులు అందచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల దరి చేర్చాలన్నారు. ఈ సందర్భకంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మారుతిప్రసాద్, మాజీ ఎంపిటిసిలు చంద్రప్ప, లింగరాజు, మాజీ సర్పంచు సకునప్ప, అమరాపురం పట్టణ అధ్యక్షులు నాగరాజు, డీలర్లు స్టూడియో హనుమంతు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


రేషన్ దుకాణాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

## ఒకటవ పట్టణ సిఐ బాధ్యతల స్వీకరణ

హిందూపురం టౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త


బాధ్యతలు స్వీకరిస్తున్న సిఐ రాజగోపాల్‌నాయుడు

హిందూపురం ఒకటవ పట్టణ పోలీసుస్టేషన్‌లో నూతన సిఐగా రాజగోపాల్‌నాయుడు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిఐ ప్రభాతవార్తతో మాట్లాడుతూ లాండ్ ఆర్డర్‌పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని అదేవిధంగా పట్టణ ప్రజలకు ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. దీంతో పాటు కేసుల సంఖ్య తగ్గించి పోలీసుస్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారుల సమస్యలు వేగవంతంగా పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.

## ప్రజా సమస్యలపై స్పెషల్ డ్రైవ్

హిందూపురం, ఆగస్టు 7 ప్రభాతవార్త


మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న స్థానికులు

హిందూపురం మున్సిపల్ పరిధిలోని ప్రజల సమస్యలపై బుధవారం హిందూపురం మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్ రెడ్డి, ఎమ్మెల్యే బాలకృష్ణ రాజకీయ కార్యదర్శి శ్రీనివాసరావులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవర్స్ కాలనీలో మౌళిక వసతులు, తదితర వాటిపై ప్రజా ఫిర్యాదులు స్వీకరించారు. స్థానిక సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెఇ వెంకటస్వామి, డిఇ రమేష్, మున్సిపల్, ట్రాన్స్‌కో, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 12న ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం

హిందూపురం, ఆగస్టు 7 ప్రభాతవార్త


స్థలాన్ని శుభ్రం చేస్తున్న దృశ్యం

పట్టణంలోని నడిఒడ్డులో శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవాలయం నిర్మాణ పనులు ఈ నెల 12 నుండి ప్రారంభిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మేరకు ఆలయ నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. బుధవారం జెసిబితో స్థలాన్ని శుభ్రం చేయించారు.

## చిలమత్తూరు తహశీల్దార్‌గా ఆనంద్

చిలమత్తూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త


బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ ఆనంద్

చిలమత్తూరు మండల తహశీల్దార్‌గా ఆనంద్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో వుంటూ ప్రజల నుండి వచ్చే దరఖాస్తులను చట్టబద్దంగా పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలియచేశారు.

## లేపాక్షి తహశీల్దార్‌గా సౌజన్యలక్ష్మి

లేపాక్షి, ఆగస్టు 7 ప్రభాతవార్త


మండల తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన సౌజన్యలక్ష్మి

లేపాక్షి మండల తహశీల్దార్‌గా సౌజన్యలక్ష్మి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది ఆమెకు పుష్పగుచ్చం అందచేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చే రైతులకు, ప్రజలకు అధికారులు అందుబాటులో వుండి సేవలందిస్తారన్నారు. అలాగే మండలంలో నెలకొన్న రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్‌కు మండల కన్వీనర్ జయప్ప, మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, రామాంజినప్ప, మారుతిప్రసాద్, మండల నాయకులు పుష్పగుచ్చాలు అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు.

## చోళసముద్రం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటిన రామానందన్

లేపాక్షి, ఆగస్టు 7 ప్రభాతవార్త


మొక్క నాటుతున్న రామానందన్

మండలంలోని చోళసముద్రం ఉన్నత పాఠశాల ఆవరణలో లేపాక్షి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ రామానందన్ ఆధ్వర్యంలో బుధవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయనతో పాటు ఎస్ఐ గోపి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రామానందన్ మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలన్నారు. ఇంటి పరిసరాల్లో విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. అదేవిధంగా 2024-25 విద్యా సంవత్సరానికి చోళసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో పాఠశాల మొదటి స్థానంలో నిలిచిన వారికి ల్యాప్‌టాప్, ద్వితీయ స్థానంలో చిలిచిన వారికి 25 వేల రూపాయల నగదు, తృతీయస్థానంలో నిలిచిన వారికి 10 వేల రూపాయలను అందచేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా అత్యధిక మార్కులు సాధించిన మరో 8 మందికి బహుమతులు అందచేస్తామని రామానందన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, పాఠశాల సిబ్బంది, రామానందన్ మిత్రబృందం, తదితరులు పాల్గొన్నారు.

## 26 నుండి శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు

గుంతకల్లు, ఆగస్టు 7 ప్రభాతవార్త

ఈ నెల 26 నుండి 31వతేదీ వరకు మండలంలోని నాగసముద్రం గ్రామంలో శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలను నిర్వహించనున్నట్లు త్రైతసిద్ధాంత ప్రభోదసేవాసమితి ఇందూజ్ఞానవేదిక నాగసముద్రం గ్రామ కమిటీ అధ్యక్షులు ధనంజయ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు రూరల్ పోలీసుల అనుమతి తీసుకున్నట్లు తెలిపారు. గ్రామంలోని శ్రీకృష్ణుని కొలువుదీర్చి ఈ నెల 31న ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. భక్తులు ఈ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## విద్యార్థినీ విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

బెలుగుప్ప, ఆగస్టు 7 ప్రభాతవార్త

మండల పరిధిలోని నక్కపల్లి గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ నివాసులు, సర్పంచు రామిరెడ్డి ఆధ్వర్యంలో 54 మంది విద్యార్థినీ విద్యార్థులకు యూనిఫాం అందించారు. ఈ సందర్భంగా సర్పంచు రామిరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థిని విద్యార్థులకు చదువులో రాణించాలని విద్యార్థులకు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు కూడా మాట్లాడుతూ.. చదువుతోపాటు క్రీడలు కూడా చాలా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలరెడ్డి, మహేష్, రేణుకాదేవి తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పాలు బిడ్డకు ఆరోగ్యం

బెలుగుప్ప, ఆగస్టు 7 ప్రభాతవార్త


మాట్లాడుతున్న సూపర్ వైజర్ సురేఖ

తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యం అని సూపర్ వైజర్ సురేఖ పేర్కొన్నారు. ప్రతి తల్లి బిడ్డకు జన్మనిచ్చిన అరగంటలో ముర్రిపాలను తాగించాలని అప్పుడు బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఎలాంటి అంటు వ్యాధులు రాకుండా కాపాడుతుందన్నారు. అంగన్‌వాడీ-4 సెంటర్లఓ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఏఎన్ఎం రాధ మాట్లాడుతూ.. ప్రతితల్లి ఆరు నెలల వరకు తప్పకుండా బిడ్డకు పాలు ఇవ్వాలని, అనంతరం 6 నుంచి రెండేళ్ల వరకు తనతోపాటు అనువైన ఆహారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త చంద్రకళ, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులను పరిశీలించిన ప్రాజెక్టు డైరెక్టర్..

ధర్మవరం రూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త


ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న ప్రాజెక్టు డైరెక్టర్

మండల పరిధిలోని నిమ్మల కుంట గ్రామంలో కూలీలు చింత వనంలో చేస్తున్న ఉపాధి హామీ పనులను బుధవారం ప్రాజెక్టు డైరెక్టర్ విజయ ప్రసాద్ పరిశీలించారు. అనంతరం ఆయన ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ.. ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లి కూలీ చేసుకోవడం కన్నా సొంత గ్రామంలో అందరితో కలసి మెలిసి సాన్నిహిత్యం ఉపాధి హామీ పనులు చేసుకోవడం వలన సంతోషంగా జీవనం కొనసాగించవచ్చని తెలిపారు. ఉపాధిహామీ చేయు ప్రతి కూలీ పని కొలతల ప్రకారం చేయానలి అలా చేయడం వలన ప్రతి ఒక్కరికీ రోజువారి వేతనం 300 రూపాయలు వర్తిస్తుందని ఈ విషయం ప్రతి ఒక్కరూ గమనించి ఉపాధిహామీ పనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తె లియజేశారు. ఈ కార్యక్రమంలో టిఏ చంద్రకళ, ఏపిఓ అనిల్‌కుమార్‌రెడ్డి, కూలీలతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## 8 ట్రాక్టర్లు స్వాధీనం ముగ్గురు అరెస్టు

తాడిమర్రి, ఆగస్టు 7 ప్రభాతవార్త


స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్లతో పోలీసులు

రైతులను మోసగిస్తూ ట్రాక్టర్లను బాడుగకు తీసుకుని ఇతరులకు అమ్మడం ద్వారా రైతులను మోసగిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టుచేసి వారి నుంచి 8 ట్రాక్టర్లు స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు ఎస్ఐ నాగస్వామి తెలిపారు. వివరాల్లోకి వెళితే.. నాగమల్లారెడ్డి, రామలింగేశ్వర్‌రావు, మల్లికార్జునరెడ్డి ఈ ముగ్గురు ట్రాక్టర్లను లీజుకు తీసుకుని అనంతరం రైతులకు తెలియకుండా ఇతర ప్రాంతాలకు చెందిన వారికి అమ్మేసి తప్పించుకు తిరుగుతున్న ఈ ముగ్గురు దాదాపు 54 ట్రాక్టర్లను అమ్మడం జరిగింది. వచ్చిన ఫిర్యాదు మేరకు ముదిగుబ్బ సిఐ కృష్ణమరాజు నాయక్ ఆధ్వర్యంలో విచారణ జరిపి గతంలో కొన్ని ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని కోర్టుకు హాజరు పరిచామన్నారు. ప్రస్తుతం 8 ట్రాక్టర్లను బుధవారం కోర్టుకు పంపామన్నారు. ఈ ముగ్గురు వ్యక్తులు కడప జిల్లా ముదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తికాగా, నంద్యాల జిల్లా గోసుపాడు మండలం శ్రీనివాసపురం గ్రామానికి చెందిన రామలింగేశ్వరరావు, మరొక వ్యక్తి మల్లికార్జునరెడ్డి నంద్యాల జిల్లా చెన్నంపల్లి గ్రామానికి చెందిన వాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## డిజైనర్ నాగరాజుకు ఘన సన్మానం

ధర్మవరం రూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త


డిజైనర్ నాగరాజును సన్మానిస్తున్న దృశ్యం

శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో కలెక్టర్ చేతన్, చేనేత శాఖ ఏడి రమేష్ చేతులు మీదుగా ధర్మవరం పట్టణానికి చెందిన డిజైనర్ నాగరాజుకు బెస్ట్ హ్యాండ్‌లూమ్ డిజైనర్‌గా ఎంపిక చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డిజైనర్ నాగరాజు పట్టు వస్త్రాలపై వివిధ రకాల దేవుళ్ల ప్రముఖ రాజకీయ నాయకులు చిత్రాలను గీస్తూ, పట్టు పరిశ్రమకే వన్నె తెచ్చారని తెలుపుతూ ప్రత్యేకంగా అభినందించి ఘనంగా శాలువాతో సత్కరించారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ.. నన్ను ఉత్తమ డిజైనర్‌గా ఎంపిక చేసిన కలెక్టర్, ఏడి రమేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఫీల్డ్ అసిస్టెంట్లు నిబద్దతతో పని చేయండి

**- ఎపిఓ భార్గవి, ఈసి లక్ష్మానాయక్**

గుడిబండ, ఆగస్టు 7 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గ్రామీన ఉపాధిహామీ పథకం పనుల గురించి ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎపిఓ భార్గవి, ఈసి లక్ష్మానాయక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్లు నిబద్ధతతో పనిచేసి ఉపాధిహామీ పథకం కూలీలకు అవగాహన కల్పించి కూలీల అభివృద్ధికి పాటుపడాలని, ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా కూలీలకు అవగాహన కల్పించాలని, అలాగే కూలీల సంఖ్యను పెంచడానికి కృషి చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు దాస్, కాచికుంట వెంకటేష్, లోకేష్, తిరుమలగౌడ్, శ్రీనివాసులు, పవిత్ర ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# పల్మనరీ మెడిసిన్‌కు 5 పిజీ సీట్లు

## - ఫలించిన వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మాణిక్యాల రావు కృషి

అనంతపురం, ఆగస్టు 7 ప్రభాతవార్త ప్రతినిధి

.ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్.మాణిఖ్యరావు కృషి ఎట్టకేలకు ఫలించింది. పట్టుదలతో పల్మనరీ మెడిసిన్‌కు పీజీ సీట్లు రాకపోవడానికి చాలెంజ్‌గా తీసుకుని సమిష్టి కృషితో, ఢిల్లీకి వెళ్లి జాతీయ వైద్య మండలి చైర్మన్‌తో సమావేశమై ఎట్టకేలకు అనంతపురంలోని వైద్య కళాశాల పల్మనరీ మెడిసిన్ విభాగానికి ఎట్టకేలకు ఐదు పీజీ సీట్లును మంజూరు అయ్యేలా చేశారు. జాతీయ వైద్య మండలి మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మాణిక్యరావుకు ఈమెయిల్ ద్వారా ఐదు పీజీ సీట్లకు అనుమతినిస్తూ ఉత్తర్వులు పంపించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప ల్మనరీ మెడిసిన్ విభాగాదిపతి ఆచార్య డాక్టర్ తార్ల రామస్వామి, అసోషియేషన్ ప్రొఫెసర్లు డాక్టర్ హెచ్ నాగ శ్రీధరరావు, ఎం.అశోక్‌కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ సౌజన్య లక్ష్మి, డాక్టర్ కావేటి సతీష్‌కుమార్లు పుష్పగుచ్చాలతో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మాణిక్యరావు, సూపింటెండెంట్ డా.కెఎస్ఎస్.వెంకటేశ్వరరావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మాణిక్యరావు మాట్లాడుతూ.. అనంత వైద్య కళాశాలకు కేవలం పల్మనరీ మెడిసిన్‌కు మాత్రమే పిజీ సీట్లు రాకపోవడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం టిబి అండ్ చెస్ట్ హెచ్ఓడి డాక్టర్ కార్ల రామస్వామి మాట్లాడారు. అన్ని విభాగాలలో పీజీ సీట్లు రావడంతో డాక్టర్లు పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు, ఎంబిబిఎస్ విద్యార్థులు, వైద్య కళాశాల ఉద్యోగులు ఆనంద హర్షాతిరేఖాలు వెలిబుచ్చారు.

# శ్రీ వేంకటేశ్వర ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు



తల్లి పాల వారోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త

అనంతపురం నగరం సమీపంలోని మధురా నగర్ 3వ క్రాస్, కళ్యాణ దుర్గం రోడ్డులో ఉన్న శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషన్ సొసైటీ వారి సౌజన్యంతో ఆదర్శ కాలేజ్ నర్సింగ్, విమలా స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో తల్లి పాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర స్పాం డెంట్ కుర్లి సతీష్‌కుమార్ సెక్రెటరీ రేవంత్ యాదవ్, కాలేజ్ ప్రిన్సిపాల్ యామిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు తల్లిపాల ప్రాముఖ్యతను, క్లోజింగ్ ద గ్యాప్ బ్రెస్ట్ ఫీడింగ్ సపోర్ట్ ఫర్ ఆల్ థీమ్-2024ను వివరించారు. పుట్టిన బిడ్డకు గంటలోపే ముర్రుపాలు తాపాలని అన్నారు. ము ర్రుపాలు బిడ్డకు అమృతంలా పని చేస్తుందన్నారు. ము ర్రుపాలు బిడ్డకు మొదటి టీకాలా పని చేస్తాయన్నారు. బిడ్డకు 6 నెలలు తల్లిపాలివ్వాలని సూచించారు. బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరం అన్నారు. తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉంటుందన్నారు. కావున పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రుపాలు పట్టించాలని అన్నారు. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉంటుందన్నారు. తల్లి మంచి పౌష్టికాహారం తీసుకోవడం వల్ల బిడ్డ ఎదుగుదలకు ఉపయోగపడుతుందన్నారు. ఈసందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతను నర్సింగ్ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ రెడ్డప్ప, స్వప్న రేణుక అరుణ కావ్య జయలత వందన అనూహ్య భారతి, తదితర సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం మూడు నాలుగు సంవత్సరం చదువుతున్న బిఎస్సీ నర్సింగ్ విద్యార్థులు, అలాగే రెండు సంవత్సరం చదువుతున్న జీఎన్ఎం నర్సింగ్ విద్యార్థులను కరస్పాండెంట్, సతీష్, రేవంత్, ప్రిన్సిపాల్ యామిని అభినందించారు.

# తల్లిపాలు బిడ్డకు ఆహారమే కాకుండా అనుబంధాన్ని పెంచుతుంది

## - తల్లిపాల వారోత్సవాల్లో ఏఎన్ఎం దమయంతి



తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తున్న ఏఎన్ఎం దమయంతి



ఆకట్టుకున్న తల్లిపాల ప్రయోజనాల చిత్రాల ప్రదర్శన.

పామిడి, ఆగస్టు 07 ప్రభాతవార్త

తన కడుపున పుట్టిన బిడ్డకు తల్లి పాలను పట్టించటం సహజమైన జీవక్రియ అంటూ తల్లిపాలు బిడ్డకు ఆహారంగానే కాకుండా తల్లీబిడ్డల అనుం బందాన్ని పెంచుతూ ఆరోగ్యానికి దోహదపడుతలోందని ఏఎన్ఎం దమయంతి పేర్కొన్నారు. మండల పరిధిలోని వంకారాలజుకాల్వ ఆయుస్మాన్ ఆరోగ్య మందిరం నందు బుధవారం తల్లిపాల వారోత్సవాల ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏఎన్ఎం మాట్లాడుతూ అమూల్యమైన తల్లిపాల సంస్కృతి పునరుద్దరణకు తల్లులను ప్రోత్సహించి వారికి సహకారాన్ని అందిస్తూ తల్లీబిడ్డలను రక్షించుకోవటానికి ప్రతిఏటా వారోత్సవాలను చేపట్టడం జరుగుతుందన్నారు. పిల్లల మరణానికి ప్రధాన కారణమైన పౌష్టికా హార లోపం నివారణకు, పిల్లల సమగ్ర ఆరోగ్యాభివృద్దికి ప్రతి బిడ్డకు పుట్టిన గంటలోపే తల్లిపాలను పట్టిస్తూ ఆరునెలల వరకు ఇటువంటి ప్రకియను కొనసాగించి అటు పిమ్మట ఇంటిలో వండిన ఆహారాన్ని అందిస్తూ తల్లిపాలను రెండేళ్ళ వరకు తల్లిపాలను అందించాల్సిన అవసరం వుందన్నారు. శాస్త్రీయంగా రుజువైన పోషకాహార పద్దతి, కుటుంబ ఆర్థిక పరిస్థితితో సంబందం లేకుండా నిరుపేదలైనా బిడ్డ ఆకలిని తీర్చవచ్చని తెలియజేశారు. పిల్లలకు తల్లిపాలతో పాటు అదనపు అనుబంధ ఆహారాన్ని అందించటం ద్వార 20 శాతం వరకు ఐదేళ్ళలోపు పిల్లల మరణాలను తగ్గించే అవకా శముందన్నారు. బిడ్డకు తల్లిపాలే శ్రేష్టమైనవంటూ తల్లి పాల వారోత్సవాల ప్రాముఖ్యతను ఏఎన్ఎం దమయంతి వివరించారు. అనంతరం తల్లిపాల ప్రయోజనాలను వివరిస్తూ తయారు చేసిన చిత్రాలను ప్రదర్శించటం పలువురిని ఆకట్టు కుంది. ఈకార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్త ఫాతిమ, మహిళా కానిస్టేబుల్ రజని, ఎంఎల్‌హెచ్‌పి స్నేహ, ఆశా కార్యకర్తలు రామాంజనమ్మ, నాగవేణి, బాలింతలు, గర్భవతులు, కిషోర బాలికలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్రశిక్షలో ఆగిన పాలన...!

## ఓ ఉన్నతాధికారి అనాలోచిత నిర్ణయంతో ఒకే సారి తొమ్మిది మంది రీఫ్యాట్రేషన్ - విద్యా పథకాలు, కార్యక్రమాల అమలుపై పర్యవేక్షణ నిల్ - కొత్త వాళ్లు వచ్చి అవగాహన పెంచుకొని పర్యవేక్షణ చేసేదెన్నడో



జిల్లా సమగ్రశిక్ష కార్యాలయం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త

విద్యా సంవత్సరం ప్రారంభమైన రెండు నెలల తర్వాత సమగ్రశిక్షలో పాలన ఆగిపోయింది. ఆ ఉన్నతాధికారి అనాలోచిత నిర్ణయం తో పనిచేస్తున్న తొమ్మిది మందిని ఒకే సారి రీఫ్యాట్రేషన్ చేయడమే ఇందుకు కారణం. వారి స్థానాల్లో కొత్త వాళ్ల వచ్చేంత వరకు పాత వాళ్లని తాత్కాలికంగా కొనసాగించి విద్యా పథకాలు, కార్యక్రమాలపై పర్యవేక్షణ చేయించాలని ఆలోచన చేయకపోవడం గమనార్హం.

అనంతపురం జిల్లా సమగ్రశిక్షలో ఏఎంవో, జీసీడీవో, సిఎంవో, అలెస్కో ,ఐఈడీ, ప్లానింగ్ విభాగాల్లో అమలవుతున్న ఎస్ఎంసి ఎన్నికలు, నాడు-నేడు పనులు, స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ, యూడైఎస్, కేజీబీవీ అడ్మిషన్ల నిర్వహణ, నేను బడికి పోతా, బడిబయట పిల్లల గుర్తింపు, తదితర విద్యా పథకాలు, కార్యక్రమాలు జరుగుతున్నాయి. వీటిని పర్యవేక్షణ చేయడానికి ఆయా విభాగాల్లో సెక్టోరియల్స్, అసిస్టెంట్ సెక్టోరియల్స్‌గా హెచ్ఎం-టీచర్లు ఫారిన్ సర్వీస్ కింద పనిచేస్తుండేవారు. అయితే ఈ ఏడాది ఏప్రిల్‌లో సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్స్ పోస్టులు అన్నింటికీ స్కూల్ అసిస్టెంట్లు అర్హులని, విద్యా సంవత్సరం మధ్యలో ఎవరిని రీఫ్యాట్రేషన్ చేయకూడదని, వీటితో పాటు మరి కొన్ని నిబంధనలు తయారు చేసి కొత్తగా రిక్రూట్‌మెంట్ జరిగేటప్పుడు ఆ నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని విద్యాశాఖ కమీషనర్ స్పష్టంగా ఉత్తర్వులు జారీ చేశారు. కానీ ఆ ఉన్నతాధికారి కమీషనర్ ఆదేశాలను పాటించకుండా తన అనాలోచిత నిర్ణయంతో ఏఎంవో, జీసీడీవో, ఇద్దరు అసిస్టెట్ ఏఎంవోలు, అసిస్టెంట్ అలెస్కో, సిఎంవో, ఏఎస్‌వో, ఇద్దరు క్లర్కులను రీఫ్యాట్రేషన్ చేస్తూ జిల్లా కలెక్టర్ పేరుతో ఉత్తర్వులు ఇప్పించడం జరిగింది. అంతే కాకుండా క్లర్కులను డీపీసీ హోదాలోనే రీఫ్యాట్రేషన్ చేయాలి. కానీ ఆ క్లర్కులను కూడా రీఫ్యాట్రేషన్ చేయడానికి జిల్లా కలెక్టర్‌కు ఫైల్ పెట్టడం ఆ ఉన్నతాధికారి అనాలోచిత నిర్ణయానికి నిదర్శనం. అంతే కాకుండా వీరికి రీఫ్యాట్రేషన్ ఉత్తర్వులు ఇవ్వకముందే వారి స్థానాలను ఖాళీగా చూపిస్తూ వాటిని భర్తీ చేయడానికి ఒక రోజు ముందుగానే ( జూలై 31)న జిల్లా కలెక్టర్ పేరుతో నోటిఫికేషన్ ఇప్పించడం గమనార్హం. ఈనెల 9వ తేదీతో దరఖాస్తులు స్వీకరణ గడువు ముగియనుంది. నియామక ప్రక్రియ మొత్తం ఎప్పుడు పూర్తి అవుతుందో తెలియదు. కొత్త సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్స్ ఎప్పుడు వస్తారో...వచ్చి విద్యా పథకాలు, కార్యక్రమాలపై ఎప్పుడు అవగాహన పెంచుకొని పర్యవేక్షణ చేస్తారో ఆ ఉన్నతాధికారికే తెలియాలి. అంతే కాకుండా అసిస్టెంట్ ఐఈడీ పోస్టును నోటిఫికేషన్‌లో ఖాళీగా చూపించారు. కానీ ఆమెకు ఇంత వరకు ఎలాంటి రీఫ్యాట్రేషన్ ఉత్తర్వులు ఇవ్వకపోవడం ఆ ఉన్నతాధికారి అనాలోచిత నిర్ణయానికి మరొక నిదర్శనం. జీసీడీవో రీఫ్యాట్రేషన్‌కు దరఖాస్తు చేసుకుంటే వెంటనే శెట్టూరు ఎంఈవో-2 వాణిదేవికి ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించారు. కానీ ఇతర పోస్టుల్లో పని చేస్తూ రీఫ్యాట్రేషన్ అయిన సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్ ఇన్‌ఛార్జ్ బాధ్యతలను ఎవరికి అప్పగించకపోవడం గమనార్హం. దీంతో సమగ్రశిక్షలో కొనసాగుతున్న విద్యా పథకాలు, కార్యక్రమాల పర్యవేక్షణ పాలన ఎక్కడికక్కడే ఆగిపోయింది. రీఫ్యాట్రేషన్ అయిన వారి స్థానాల్లో కొత్త వాళ్ల వచ్చేంత వరకు పాత వాళ్లతో తాత్కాలికంగా విద్యా పథకాలు, కార్యక్రమాలను పర్యవేక్షణ చేయించుకోవాల్సిన అవసరం వుంది. కానీ వారికి ఎలాంటి తాత్కాలిక ఉత్తర్వులు ఇవ్వకుండా రిలీవ్ చేయడం జరిగింది. దీంతో సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్స్, క్లర్కులు ఈనెల 2న డీఈవో ఆఫీసులో రిపోర్టు చేసుకోవడంతో వారికి పోస్టింగులు ఇవ్వడానికి జిల్లా కలెక్టర్‌కు ఫైల్ పంపించడం జరిగింది. ఇలా ఆ ఉన్నతాధికారిణి అనాలోచిత నిర్ణయంతోనే సమగ్రశిక్షలోని ఇన్‌చార్జ్ జీసీడీవో, అసిస్టెంట్ ఐఈడీ, ఏపీవో తప్ప మిగిన సెక్టోరియల్స్, అసిస్టెంట్ సెక్టోరియల్స్ కుర్చీలు అన్ని గత వారం రోజులుగా ఖాళీగా దర్శనమిస్తున్నాయి.

**ఎస్ఎంసి ఎన్నికలను ఎంఈవోలే పర్యవేక్షణ చేసుకోవాలి : సమగ్రశిక్ష ఇన్‌చార్జ్ ఏపీసీ నాగరాజు**

ఈనెల 8వ తేదీ జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో జరుగుతున్న ఎస్ఎంసి ఎన్నికలను ఆయా మండల ఎంఈవోలనే పర్యవేక్షణ చేయాలని ఆదేశాలు ఇచ్చాము. జిల్లా స్థాయిలో రీఫ్యాట్రేషన్ అయిన అసిస్టెంట్ సిఎంవోతో పర్యవేక్షణ చేయిస్తున్నాము. ఆయనకు ఎలాంటి తాత్కాలిక కొనసాగింపు ఉత్తర్వులు ఇవ్వలేదు. రీఫ్యాట్రేషన్ అయిన వారి స్థానాల్లో కొత్త వాళ్ల వచ్చేంత వరకు పాత వాళ్లను తాత్కాలికంగా కొనసాగించి బాగుండేది అన్నది నిర్ణయం తీసుకోవాల్సింది డీఈవోనే.

# మంత్రి దృష్టికి సమస్యలు తీసుకెళ్లిన ఆపస్ నేతలు



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త

రాష్ట్ర గిరిజన సంక్షేమ, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి సంధ్యారాణిని సచివాలయంలో ఏపిఎస్ఈఎ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్‌భాస్కర్, ఆపస్ అనంతపురం జిల్లాప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి, ఎస్ఎల్‌టిఎ జిల్లా అధ్యక్షులు ఆదిశేషయ్య కలిసి గిరిజన, సాం ఘీక, బిసి సంక్షేమ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని విద్యార్థులకు సీట్లు సంఖ్యపెంచానలి, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్‌లో పని చేసే వారికి పిఆర్‌సి ప్రకారం జీతాలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని గిరిజన పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, అదే విధంగా అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం ముద్దినారా యణపల్లి గ్రామంలో గిరిజన సాంఘీక సంక్షేమ పాఠశాల అసంపూర్తి పనులు పూర్తి చేసి (అద్దె భవనం కళ్యాణదుర్గంలో ప్రస్తుతం నడుస్తోంది) వచ్చే విద్యా సంవత్సంలో సొంత భవనం (ముద్దినాయనపల్లి)లో ప్రారంభించాలని మంత్రికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించారు.

# నూతన తహాశీల్దారును కలిసిన దళిత సంఘాల నేతలు



తహాశీల్దారుకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

శింగనమల,

ఆగస్టు 7 ప్రభాతవార్త

మండల తహాశీల్దారుగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సాకే బ్రహ్మయ్యను బుధవారం మండల పరిధిలోని తహాశీల్దారు కార్యాలయంలో దళిత సంఘాల నాయకులు కలిసి శాలువాతో సత్కరించి పూల బొకేను అందించారు. ఈ సందర్భంగా బం డారు కుల్లాయప్ప మాట్లాడు తూ.. మండల వ్యాప్తంగా దళి తుల భూ సమస్యలు సామరస్యంగా చట్ట ప్రకారం పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ పరిరక్షణ సమితి రాష్ట్రప్రధాన కార్దయర్శి లోలూరు బందారు కుళ్లాయప్ప, డప్పు కళాకారుల సంఘం వ్యవ స్థాపకులు హెచ్.కె.నాగరాజు, ఎరిస్వామి, ఓబుళపతి, రామాంజినేయులు, మల్లికార్జున, పుల్లన్న, కొట్టాల రాము, రామాంజినేయులు, సుబ్బన్న, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# తహాశీల్దారు బ్రహ్మయ్యను కలిసిన వైసిపి నేతలు



తహాశీల్దారును సన్మానిస్తున్న వైసీపీ నేతలు

.శింగనమల,

ఆగస్టు 7 ప్రభాతవార్త

ఇటీవల నూతన తహాశీల్దారుగా బాధ్యలు స్వీకరించిన సాకే బ్రహ్మయ్యను బుధవారం మండల కేంద్రంలో తహాశీల్దారు కార్యాలయంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు, రైతు సంఘం నేతలు మర్యాద పూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సత్కరించి పూల బొకేను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షులు ఎన్.వి.నారాయణ, వెస్ట్ నర్సాపురం సర్పంచు గుజ్జల వెంకట రాముడు, వైఎస్ఆర్‌సిపి నాయకులు దైవయత్నం, నాగ, సుంకర వీరాం జినేయులు, పెద్దన్న, జగన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు



మాట్లాడుతున్న విఆర్ఓ తాతయ్య

శింగనమల,

ఆగస్టు 7 ప్రభాతవార్త

అర్హులైన కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు మంజూరు చేస్తామని శింగనమల విఆర్ఓ తాతయ్య తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రంలో ఆయన కౌలు రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విఆర్ఓ తాతయ్య మాట్లాడుతూ.. కౌలు రైతులు భూ యజమానులతో లేఖ, పట్టాదారు పాసుపుస్తకం జెరాక్స్, రైతు ఆధార్‌కార్డు, బ్యాంకు అకౌంట్ బుక్కు తీసుకొస్తే కౌలు రైతు గుర్తింపు కార్డు అందిస్తామని, ఈ గుర్తింపు కార్డు వలన ప్రభుత్వం అందించే అనేక సంక్షేమ పథకాలకు కౌలు రైతులు అర్హులు అవుతారని, కేవలం ఈ గుర్తింపు కార్డు 11 నెలలు మాత్రమే చెల్లుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపియు ఉమాదేవి, రైతులు సి.వెంకటేష్, నాగముని, బాలరాజు, దఫేదార్ నారాయణస్వామి, బండి వెంకటనా రాయణ, సత్యనారాయణ, గంట శివ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బిసి హాస్టల్‌వార్డెన్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా మస్తాన్



గెలుపొందిన రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిని వార్డెన్లు సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త

విజయవాడలోని అంబేద్కర్ భవనంలో బుధవారం జరిగిన బిసి హాస్టల్స్ వార్డెన్ల సంఘం రాష్ట్ర కార్యవర్గం ఎన్నికలు జరిగాయి. మొత్తం 300 ఓట్లు పోలుకాగా అందులో 169 ఓట్లు రావడంతో రాష్ట్ర అధ్యక్షులుగా అనంతపురం జిల్లాకు చెందిన మస్తాన్, ప్రధాన కార్యదర్శిగా గుంటూరు జిల్లాకు చెందిన సుమిత గెలుపొందారు. మిగిలిన కార్యవర్గాన్ని త్వరలో ఎన్నుకోనున్నారు. ఈ ఎన్నికల్లో గెలుపొందిన రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిని వార్డెన్లు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎన్ఎంఎంఎస్‌కు దరఖాస్తులు ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త

2024-25 విద్యా సంవత్సరంలో జరగనున్న నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష (ఎన్ఎంఎంఎస్)కు జిల్లాలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈవో బి.వరలక్ష్మి, ఏసి గోవిందనాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్ష రాయడానికి జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మునిసిపల్, ఎయిడెడ్, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు, వసతి సౌకర్యం లేని మోడల్ స్కూల్స్‌లో 8వ తరగతి చదువుతూ,కుటుంబ వార్షిక ఆదాయం రూ.3.50 లక్షలు లోపు ఉన్న విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. ఈ పరీక్ష డిసెంబర్ 12న జరుగుతుందన్నారు. పరీక్ష రుసుము ఓసి, బిసి విద్యార్థులకు రూ.100లు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.50లు చెల్లించాలన్నారు. ఈనెల 5వ తేదీ నుండి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. పరీక్ష రుసుమును సెప్టెంబర్ పదో తేదీ లోపు చెల్లించాలన్నారు. పరీక్ష రుసుమును ఆన్‌లైన్ అప్లికేషన్‌లో ఇవ్వబడిన ఎస్‌బిఐ కలెక్ట్ లింకు ద్వారా మాత్రమే చెల్లించాలన్నారు. పూర్తి వివరాలు కోసం ప్రభుత్వ సంచాలకుల కార్యాలయం వెబ్‌సైట్‌లో లేదా జిల్లా కేంద్రంలో కమలానగర్‌లో ఉన్న జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో తెలుసుకోవాలన్నారు. ప్రతి పాఠశాల హెచ్ఎం వారి విద్యార్థులతో ఎన్ఎంఎంఎస్‌కు దరఖాస్తులు చేయించాలని ఆదేశించారు.

# కేజీబీవీల్లో అడ్మిషన్ల ప్రక్రియ ముగిసింది

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త

జిల్లాలోని అన్ని కేజీబీవీల్లో 267 ఖాళీ సీట్లకు 975 దరఖాస్తులు రావడంతో అందులో డ్రాఫౌట్, ఆర్ఫాన్, సెమీ ఆర్ఫాన్, ఎస్సీ,ఎస్టీ, బీసీ విద్యార్థులతో ఖాళీలను భర్తీ చేశామని, అడ్మిషన్ల ప్రక్రియ ఈనెల 3వ తేదీతో ముగిసిందని సమగ్రశిక్ష ఇన్‌చార్జ్ ఏపీసీ నాగరాజు, ఇన్‌చార్జ్ జీసీడీవో వాణిదేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున సీట్లు రాని విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను ఏదైనా పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు.

# చేనేత కార్మికులను సన్మానించిన పద్మశాలి సంఘం నాయకులు



చేనేత కార్మికులను సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, ఆగస్టు07ప్రభాతవార్త:

జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా జిల్లా పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు జింకా సూర్యనారాయణ,సంఘ సభ్యులతో కలసి చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు జింకా సూర్య నారాయణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ చేనేతలకు అండగా ఉండి వారి సంక్షేమానికి నిరంతరం పాటు పడడం జరుగుతుందని గత ప్రభుత్వంలో చేనేతల గురించి ఆలోచించిన పాపన పోలేదన్నారు. చేనేతలను విస్మరిం చడంతో వైసిపి ప్రభుత్వంలో అనేక మంది చేనేత కార్మికులు అప్పు చేసుకుని వాటిని తీర్చలేక ఎంతో మంది అత్మహత్యలు చేసుకోవడం జరిగింద న్నారు.టిడిపి ప్రభుత్వం చేనేత రంగాన్ని మరింత బలోపేతం చేయడం కోసం చేనేత కార్మికుల కుటుంబనికి 2 వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందివడం జరుగుతుందన్నారు. అనంతరం సీనియర్ చేనేతలకు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ పద్మశాలి సంఘ ప్రధాన కార్యదర్శి పోతుల నరసింహులు,గౌరవ అధ్యక్షులు పురాళ్ల రవీంద్ర,పగ్గా రాజశేఖర్, అధిక సంఖ్యలో చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ విధానాలనే కొనసాగిస్తారా..

## - ఏపిటిఎఫ్ సూటి ప్రశ్న




మాట్లాడుతున్న ఏపిటిఎఫ్ నేతలు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త

ఏపిటిఎఫ్ అనంతపురం జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ అధ్యక్షతన స్థానిక ఉపాధ్యాయ భవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి.నరసింహులు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగిస్తూ గత ప్రభుత్వం అనుసరించిన విధానాల పట్ల విద్యా రంగంలో అనేక సమస్యలు ఉత్పన్నం అయ్యాయి. వాటన్నింటినీ పరిష్కరించి విద్యారంగాన్ని గాడిలో పెడతామని ప్రకటించిన ఈ ప్రభుత్వం మళ్లీ అవే తప్పిదాలను కొనసాగించాలని చూస్తున్నట్లు తెలుస్తోందని ఏపిటిఎఫ్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సతీష్‌కుమార్, రాష్ట్ర కౌన్సిలర్లు రమణ, సర్దార్ వలి, ఆడిట్ కమిటీ కన్వీనర్ వన్నప్ప, నాయకులు తిప్పేస్వామి, రామ్మూర్తి, నాగరాజు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# భూములకు పరిహారం చెల్లించాలంటూ కుడితినిలో రైతుల ఆందోళన



కుడితినిలో రాస్తారోకో బైఠాయించి ప్రతిఘటన చేస్తున్న రైతులు

బళ్లారి, ఆగస్టు07, ప్రభాతవార్త; పరిశ్రమల స్థాపనకై స్వాధీన పరుచుకున్న తమ భూములకు సంబంధించి తగు పరిహారం కల్పించాలని, లేని పక్షంలో భూములు తమకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కుడితినిలో వందలాది మంది రైతులు రాస్తారోకో బైఠాయించి ప్రతిఘటన చేపట్టారు. దీనికి ముందు వారు కుడితిని పట్టణం బంద్‌కు పిలుపునిచ్చి స్వచ్ఛందంగా దుకాణాలు, హోటళ్లు బంద్ చేయాలంటూ ప్రజలకు విజ్ఞప్తి చేయగా, దాదాపు కుడితినిలో తమ వ్యాపార లావాదేవీలను బంద్ చేసి రైతులకు స్థానికులు మద్దతు తెలిపారు. కర్ణాటక రక్షణ వేదిక, కుడితిని భూ బాధితుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రతిఘటన చేపట్టిన రైతులు ఉక్కు ఫ్యాక్టరీల స్థాపన కోసం బళ్లారి-హొస్పేట రహదారిలో వేలాది ఎకరాల తమ భూముల్ని నాటి ప్రభుత్వం తక్కువ ధరకు కొనుగోలు చేసి తమకు అన్యాయం చేసిందని, ఫ్యాక్టరీల స్థాపన జరిగితే తమ కుటుంబ సభ్యులకు ఉద్యోగా వకాశాలు లభిస్తాయన్న ఆశతో తాము పరిశ్రమలకు భూములిచ్చామని చెప్పారు. అయితే 10 సంవత్సరాలు కావొస్తున్నా పరిశ్రమలు స్థాపించక పోగా, తమకు అన్యాయం జరిగిందని వారు వాపోయారు. ఈ నేపథ్యంలో తాము కుడితినిలో సంవత్సరకాలంగా సుదీర్ఘ ధర్నా ప్రదర్శన జరుపు తున్నట్లు, అయినా ప్రభుత్వాలు స్పందించడం లేదని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కుడితిని బంద్ పాటించినట్లు తెలిపిన వారు, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి తమకు పరిహారం చెల్లించాలన్నారు. లేనిపక్షంలో తమ ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. రైతులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో జరపడంతో బళ్లారి-హొస్పేట రాకపోకలు స్తంభించాయి. సుమారు రెండు గంటలపాటు రైతులు ప్రతిఘటన జరపడంతో పోలీసులు ట్రాఫిక్‌ను చక్కదిద్దేందుకు పడరాని పాట్లు పడాల్సి వచ్చింది. ఈ సందర్భంలో సీఐటీ యూ, సీపీఐఎం ప్రాంత రైతుసంఘం, కేపీఆర్ఎస్, జనవాది మహిళా సంఘం, వివిధ కన్నడపర సంఘ సంస్థలకు చెందిన వందలాది మంది పదాధికారులు రైతులకు మద్దతుగా నిలిచి ప్రతిఘటనలో పాల్గొన్నారు. ఈ సందర్భంలో ఘటనా స్థలానికి చేరుకున్న తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.

# ఇళ్ల చోరీ కేసులో దొంగ అరెస్ట్.... 269 గ్రాముల బంగారు స్వాధీనం...



పోలీసులు స్వాధీన పరుచుకున్న బంగారు ఆభరణాలు

బళ్లారి, ఆగస్టు07, ప్రభాతవార్త;

చోరీ కేసులో పట్టుబడి కస్టడీలో ఉన్న నిందితుడిని విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకున్న పోలీసులు అతడిచ్చిన సమాచారంతో ఆరు ఇళ్లల్లో జరిగిన చోరీ కేసులు వెలుగులోకి వచ్చాయి. సదరు నిందితుడి నుంచి రూ.16.14 లక్షలు విలువైన సుమారు 269 గ్రాముల బంగారు ఆభరణాలు స్థానిక కౌల్‌బజార్ పోలీసులు స్వాధీన పరుచుకున్నారు. కౌల్ బజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన వివిధ ఇళ్లల్లో చోరీలకు పాల్పడిన స్థానిక కరిమారెమ్మ కాలనీకి చెందిన హనుమంత(26) ఇప్పటికే పలు చోరీ కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు కౌల్‌బజార్ స్టేషన్ పరిధిలోని చోరీ కేసుల్లోనూ పాల్గొన్నట్లు, అతడి నుంచి బంగారు నగలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ డా.శోభారాణి తెలిపారు. కోర్టు అనుమతితో నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా చోరీ కేసుల్లో హనుమంతు పాల్గొన్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. సిటీ డీయస్పీ చంద్ర కాంతనందరెడ్డి, కౌల్‌బజార్ సీఐ టి.సుభాష్‌చంద్ర, కౌల్‌బజార్ పీఎస్ఐ శ్యామూల్, సోమయ్య, ఎన్.లారెన్స్, సిబ్బంది నాగరాజ్, కె.ఎస్. అన్వర్‌బాషా, కె.ఎస్.రామన్నగౌడ, జడియప్ప, డ్రైవర్ గోపాల్, శాంతి ఈ కార్యాచరణలో పాల్గొన్నట్లు చెప్పారు. పోలీసుల కార్యవైఖరిని జిల్లా ఎస్పీ శ్లాఘించారు.

# డిపిఓ ఆదేశాలతో అక్రమ లే అవుట్‌ను తొలగింపు

## పంచాయితీలో ఎవరైన అక్రమ లే అవుట్లు ఏర్పాటు చేస్తె చర్యలు. కెకెకాలనీ పంచాయితీ కార్యదర్శి హెచ్.హిదయతుల్లా.



అక్రమ లే అవుట్‌ను తొలగిస్తున్న అధికారులు

అనంతపురం రూరల్,

ఆగస్టు 0 7ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాల నీ పంచాయితీలో ఎవరైన అక్రమ లేఅవుట్లు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటమని కార్య దర్శి హెచ్.హిదయ తుల్లా తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంత రూరల్ మండలం కెకె కాలనీ పంచాయితీలో సర్వే నెంబర్ 14బై2లో కొంత మంది అక్రమంగా లే అవుట్ ఏర్పాటు చేయ డంతో ఈ లేఅవుట్‌పై డిపిఓ ప్రభాకర రావుకు కొంత మంది ఫిర్యాదు చేయ డంతో అక్రమ లే అవుట్‌ను వెంటనే తొలగించాలని డిపిఓ ఆదేశిం చడంతో ఆయన ఆదేశాల మేరకు బుధవారం పోలీసుల సహకారంతో పంచాయితీ కార్మికులతో అక్రమ లే అవుట్‌ను తొగించడం జరిగిందన్నారు. పంచాయితీలో ఎవరైన లే అవుట్లు ఏర్పాటు చేయాలంటే తప్పకుండా అవు డా,పంచాయితీ పరిమిషన్లు పొందిన తరువాతే లే అవుట్లు ఏర్పాటు చేసుకోవాలని,పరిమిషన్లు పొందకుండా అక్రమంగా లే అవుట్లు ఏర్పాటు చేస్తే లే అవుట్లు ఏర్పాటు చేసిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# సిండికేట్‌నగర్‌లో రేషన్ షాపును ప్రారంభించిన టిడిపి నాయకులు



రేషన్ షాపును ప్రారంభిస్తున్న టిడిపి నాయకులు.

అనంతపురం రూరల్,

ఆగస్టు 07 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీ సిండికేట్‌గర్‌లో టిడిపి నాయకుడు కుళ్లాయిబాబు చౌక ధరల దుకాణం, రేషన్ షాపును టిడిపి మండల, స్థానిక నాయకులు, కార్యకర్తలు, జనసేన కార్యకర్తలు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం రేషన్‌కార్డు దారులకు బియ్యంతో పాటు అందించే ప్రతి సరుకులు కార్డుదారులందరికి పంపిణీ చేయడం జరుగుతుంద న్నారు. కార్డుదారులకు ఎటువంటీ ఇబ్బందులు కలుగకుండ ఉదయం 7 గంటల నుంచి సాయం కాలం7 గంటల వరకు బియ్యం,ప్రభుత్వం అందించే సరుకులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల,స్థానిక నాయకులు, కార్యకర్తలు, జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు అవగాహన సదస్సు



మాట్లాడుతున్న ఏఓ శశికళ.

అనంతపురం రూరల్,

ఆగస్టు 07ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలంలో కౌలుకు సాగు చేస్తున్న ప్రతి కౌలు రైతు కౌలు గుర్తింపు కార్డు పొందాలని మండల వ్యవసాయ శాఖ అధికారిని శశికళ పేర్కొన్నారు. బుధవారం రాచానపల్లి, మన్నీల ఆర్.ఎస్.కె గ్రామాల్లోని కౌలు రైతులకు ఆమె అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో కౌలుకు సాగు చేస్తున్న ప్రతి కౌలు రైతు కౌలు గుర్తింపు కార్డు పొందడం వలన కౌలు రైతుకు పంటలు సాగు చేసి పంట నష్టపోయిన ప్రతి కౌలు రైతుకు నష్టపరిహారం,క్రాప్ ఇన్సూరెన్స్ లబ్ది పొందవచ్చాన్నారు. వీటితో పాటు కౌలు రైతులకు అనేక లాభాలు కలుగుతాయని కావున కౌలు చేసే ప్రతి రైతు కౌలు గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకోవాలని ఆమె రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ మురళీకృష్ణ,విఆర్ఓ రమేష్, వ్యవసాయ సహాయకులు శివశంకర్, విజయకుమార్, టిడిపి నాయకులు షెక్షవలినాయుడు, త్రీలోక్‌నాయుడు, విజయరాముడు,చంద్రశేఖర్,అధిక మంది రైతులు పాల్గొన్నారు.

04ATP07_04ATP07.qxd 07-08-2024 PM 11:13 Page 1



# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం పకడ్బందీగా జరగాలి

## - రాచేపల్లి లెదర్ ఫ్యాక్టరీ, పుట్లూరు ఎస్సీ హాస్టల్ ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలి

## - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



సమావేశానికి హాజరైన అధికారులు

.శింగనమల, ఆగస్టు 7 ప్రభాతవార్త

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు పకడ్బందీగా జరగాలని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స హాల్‌లో పౌర హక్కుల పరిరక్షణ, అత్యాచార నిరోధక చట్టంపై నిర్వహించిన జిల్లాస్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్, జిల్లా ఎస్పీ మురళీ కృష్ణతో కలిసి ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై వెనుకబడిన వర్గాలపై దాడులు భూకబ్జాలు వారికి సంబంధించిన సమస్యలపై సభ్యులంతా వివరించడం జరిగిందని, ఈ విషయంపై చర్యలు తీసుకునే విధంగా చూడాలని కోరారు. శింగనమల నియోజకవర్గంకు చెంది 72 ఎస్సీ, ఎస్టీ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, ఇంత వరకు వాటిపై ఎటువంటి చర్యలు తీసుకో లేదని, నా దృష్టికి వచ్చినవి కొన్ని కేసులైతే విచారణ కూడా పూర్తి కాలేదని, అన్యాయం జరిగిన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగే విధంగా చూడాలని జిల్లా ఎస్పీని కోరారు. నియోజకవర్గ పరిధిలోని శింగనమల మండలంలో రాచేపల్లి గ్రామం వద్ద 2010 సంవత్సరంలో లెదర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటి వరకు ప్రహరీగోడ రోడ్డు సౌకర్యం కూడా లేకుండా నిరుపయోగంగా ఉందన్నారు. ఈ మూత పడిన ఫ్యాక్టరీని ప్రారంభించ కలిగితే వెయ్యి మంది ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారికి ఉపాధి దొరుకు తుందన్నారు. పుట్లూరు మండలం ఎస్సీ హాస్టల్ ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ఆ హాస్టల్‌కు సంబంధించి ప్రహరీ, విద్యుత్, రోడ్డు సౌకర్యాలు లేకుండా నిరుపయోగంగా ఉందని దీనిని అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి ప్రారంభించ గలిగితే వంద మంది విద్యార్థులకు వసతి కల్పించ వచ్చని అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వాల్సిందిగా కలెక్టర్‌ను కోరారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్




మాట్లాడుతున్న కలెక్టర్, ఎస్పి



హాజరైన అధికారులు

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 7 ప్రభాతవార్త

ఆగస్టు 15వతేదీన స్వాతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో 78వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో జిల్లా ఎస్పి కెవి మురళీకృష్ణతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పక్కాగా ఏర్పాట్లు చేయాలన్నారు. పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో సీటింగ్ జాగ్రత్తగా చేయాలని, మినిట్ టు మినిట్ తయారు చేసి దాని ప్రకారం కార్యక్రమం నిర్వహించాలన్నారు.

రోడ్డు పక్కన పిచ్చిమొక్కలను తొలగించాలని, వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యక్రమాలు ప్రతిబింబించేలా పెరేడ్ గ్రౌండ్‌లో స్టాల్స్, శకటాలు ఏర్పాటు చేయాలని, పాఠశాల విద్యార్థుల తో దేశభక్తి ఉట్టిపడేలా మంచి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేలా చూడాలన్నారు. మైదానంలో జాతీయ జెండా ఎగురవేయడం, మార్చ్‌ఫాస్ట్, తదితర అన్ని కార్యక్రమాలు జాగ్రత్తగా చేపట్టా లన్నారు. చిత్తశుద్ధితో పనిచేసిన అధికారులు, సిబ్బందికి అవార్డులను ఇవ్వడం జరుగుతుందని ఇందుకోసం క్షేత్రస్థాయిలో ఎన్నికల్లో బాగా పనిచేసిన వారిని గుర్తించాల న్నారు. అదేవిధంగా స్వాతంత్ర సమరయోధుల వారి కుటుంబాలకు సన్మాన కార్యక్రమం నిర్వహించాలన్నారు. వేడుకలు విజయ వంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లా ఎస్పి మురళీకృష్ణ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయం చేసుకు నేలా చూడాలన్నారు. పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో కార్యక్రమాన్ని నిర్వ హించేందుకు ఏర్పాటు చేయాలని ఎస్పి తెలియచేశారు. ఈ సమావేశంలో డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, ఎస్‌డిసి శిరీష, డిపిఇ ప్రభాకర్ రావు, డిటిసి వీర్రాజు, సివిల్ సప్లై డిఎం రమేష్‌రెడ్డి, డిఆర్ డిఎ పిడి ఓబులమ్మ, ఎస్‌డిసి ఆనంద్, వ్యవసాయ శాఖ జెడి ఉమా మహేశ్వరమ్మ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిఎంహెచ్ఒ డాక్టర్ ఈబి.దేవి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఎహసాన్‌బాష, సిపిఒ అశోక్‌కుమార్, కలెక్టరేట్ ఏఒ జి.మారుతి, హార్టికల్చర్ డిడి నరసింహరావు, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, డిసిహెచ్ఎస్ డాక్టర్ పాల్‌రవికుమార్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వ రరావు, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మాణిక్యరావు, ఆర్‌అండ్‌బి ఎస్ఇ ఓబుల్‌రెడ్డి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, పిఆర్ ఎస్ఇ ప్రసాద్, డిఇఒ వరలక్ష్మి, పశు సంవర్థకశాక జెడి సుబ్రమణ్యం, జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప, డిఎస్ఒ శోభారాణి, సర్వే ఏడి రూప్లనాయక్, డిఎస్‌పి ప్రతాప్‌కుమార్, తహశీల్దార్ హరిప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాల ప్రాధాన్యతను గుర్తించాలి

## - తల్లిపాల వారోత్సవంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, ఆగస్టు 7 ప్రభాతవార్త

తల్లిపాలు శిశువుకు తొలి ఆరోగ్య టీకాలా పని చేస్తాయని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. బుధ వారం కదిరి పట్టణంలోని ఐసిడిఎస్ సిడిపిఓ రాధిక ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను స్థానిక ఎన్‌జిఓ హోంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తల్లిపాలు మాత్రమే చంటి బిడ్డకు అమృతంలా పని చేస్తాయన్నారు. ప్రతి తల్లి కాన్పు అయిన గంటలోపు ముర్రుపాలు తన బిడ్డకు తాగించాలన్నారు. దీని వల్ల బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఎలాంటి అంటువ్యాధులు రాకుండా తోడ్పడుతాయన్నారు. ఆరు నెలల తర్వాత రెండేళ్ల వరకు తల్లిపాలతోపాటు అనుబంధ ఆహారం ఇవ్వడం వల్ల తల్లి బిడ్డల ఆరోగ్యం సంపూర్ణంగా ఉంటుందన్నారు. ఆరోగ్య శాఖ, ఐసిడిఎస్ క్షేత్రస్థాయిలో ప్రతి గ్రామంలోనూ తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కార్యక్రమంలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి డా.పాలవల పవన్‌కుమార్‌రెడ్డి, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ హుస్సేన్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతన్న విద్యుత్ కష్టాలను తీర్చిన మడకశిర ఎమ్మెల్యే రాజు

## - రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే రాజు



ట్రాన్స్‌ఫార్మర్లను దగ్గరుండి లోడ్ చేస్తున్న ఎమ్మెల్యే రాజు

మడకశిర టౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే రైతుల కష్టాలను తెలుసుకున్న ఎమ్మెల్యే రాజు ఏళ్లుగా విద్యుత్ నియంత్రికాల కోసం ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులకు తానే స్వయంగా దగ్గరుండి జిల్లాలోని విద్యుత్ కార్యాలయం నుంచి వాహనం ద్వారా కొత్త నియంత్రికలను, మడకశిర నియోజకవర్గానికి పంపించారు. గత ఐదేళ్లుగా రైతులు విద్యుత్ నియంత్రికల కోసం అప్పటి ఎమ్మెల్యే, విద్యుత్‌కార్యాలయాలు చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగారు. కానీ రైతులకు నియంత్రికలు మాత్రం అందించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మడకశిరలో ఎన్నికల అనంతరం ఎమ్మెల్యేగా గెలిచిన రాజు రైతులకు ఇబ్బందులను వెంటనే ఒక్కొక్కటిగా తెలుసుకుని సంబంధిత మంత్రులతో మాట్లాడి త్వరితగతిన నియోజకవర్గ రైతుల కష్టాలు తీర్చాలని విజ్ఞప్తులు కూడా చేశారు. రైతులకు ఇచ్చిన మాటప్రకారమే మంగళ వారం విద్యుత్ అధికారులతో సమీక్ష నిర్వహించి ఏళ్ల తరబడి నిరీక్షిస్తున్న రైతులకు వెంటనే ట్రాన్స్ ఫార్మర్లు అందజేయాలని ఆదేశించారు. బుధవారం అనంతపురంలోని విద్యుత్ కార్యాలయానికి వెళ్లి రైతుల కోసం ట్రాన్స్ ఫార్మర్లను ఐచర్ వాహనంలో ఎక్కించి మడకశిరకు పంపించారు. ఈ విషయం రైతులకు తెలియడంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తూ మాట ఇచ్చి నిలబెట్టుకున్న ఎమ్మెల్యేను ఇప్పటి వరకు చూడలేదని ఎమ్మెల్యే రాజు మడకశిరకు రావడం అదృష్టంగా భావిస్తున్నామని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన గుంతకల్లు ఎమ్మెల్యే



సిఎం చంద్రబాబుతో చర్చిస్తున్న ఎమ్మెల్యే జయరాం

గుంతకల్లు, ఆగస్టు 7 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును గుంత కల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం బుధవారం విజయ వాడలోని సచివాలయంలో కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంకు సంబంధించిన అభి వృద్ధి, నామినేటెడ్ పోస్టుల విషయమై చర్చించినట్లు తెలిపారు. ఆయన వెంట ఎమ్మెల్యే తనయుడు ఈశ్వర్, పామిడి టిడిపి నాయకులు రమేష్, హరీష్, తదితరులు వున్నారు.

# రాష్ట్ర శాసనసభ ఉప సభాపతిగా కాలవ శ్రీనివాసులు



కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం, ఆగస్టు 07 ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ, ఉప సభాపతి(డిప్యూటి స్పీకర్)గా రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులను పార్టీ అధిష్టానం ఖరారు చేసినట్లు తెలిసింది. ఈ మేరకు బుధవారం మధ్యాహ్నం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయించినట్లుగా అనధికార సమాచారం వెలువడింది. అయితే గురువారం విజయవాడలో జరిగే టిడిపి పోలిట్ బ్యూరో సమావేశంలో ఆయన పేరును ప్రకటించే అవకాశం ఉంది. వచ్చే శాసనసభ సమావేశాల్లో డిప్యూటి స్పీకర్ ఎన్నిక నిర్వహిస్తారు. కాలవ శ్రీనివాసులకు ప్రత్యర్థి పార్టీ నుండి పోటీ ఉంటే అవకాశం లేకపోవడంతో కాలవ శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికైయే అవకాశాలు నిండుగా ఉన్నాయి. కాలవ శ్రీనివాసులు గతంలో టిడిపి హయాంలో మంత్రిగా పనిచేశారు. అంతకు ముందు ఎంపిగా కూడా ఆయన పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. పోలిట్ బ్యూరో సభ్యులుగా, సీనియర్ నేతగా ఉన్న కాలవ శ్రీనివాసులను డిప్యూటి స్పీకర్ అభ్యర్థిగా ప్రకటించడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతోంది.

# పామిడిలో గంజాయి పట్టివేత

## - గంజాయి ప్యాకెట్లు, కారు, ద్విచక్రవాహనాలు, మొబైల్ ఫోన్లు, నగదు స్వాదీనం - విలేఖరుల సమావేశంలో వివరాలను వెల్లడిస్తున్న సిఐ రాజశేఖర్‌రెడ్డి



పట్టుపడ్డ గంజాయి, వ్యక్తులతో వివరాలు వెల్లడిస్తున్న సిఐ రాజశేఖర్‌రెడ్డి

పామిడి, ఆగస్టు 07 ప్రభాతవార్త

రాష్ట్రంలో గంజాయి క్రయ విక్రమాలను పూర్తిగా నిర్మూలించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయటం అందుకనుగుణంగా పోలీస్ యంత్రాంగం ఎక్కడి కక్కడ అడ్డుకట్ట వేస్తున్న నేపధ్యంలో పామిడి శివారుప్రాంతం జాతీయరహదారి ప్రక్కన రూ.5 లక్షల విలువచేసే 9 కేజీల 210 గ్రాముల గంజాయిని సిఐ రాజశేఖర్‌రెడ్డి డిప్యూటీ తహశీల్దార్, అగ్రికల్చర్ ఆఫీసర్, సిబ్బందితో కలిసి పట్టివేయటం గమనార్హం. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బుధ వారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో గంజాయి పట్టివేత వివరాలను సిఐ రాజశేఖర్‌రెడ్డి వెల్లంచారు.

మండల పరిదిలోని పాళ్యం కమ్మ కులానికి చెందిన తమ్మినేని శివకుమార్, అతని తమ్ముడు తమ్మినేని నందకుమార్‌లు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తూ జల్సాలకు అలవాటు పడ్డారని వ్యవసాయం ద్వార వచ్చే ఆధాయం సరిపడక గత కొంతకాలంగా కర్ణాటక నుండి మద్యం తీసుకొచ్చి సమీప ప్రాంతాల్లో విక్రయిస్తూ సులభంగా డబ్బును సంపాదిస్తున్న క్రమంలో వీరిపై 2021-22లో జిల్లాలోని విడపనకల్లు, పామిడి పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదుయ్యాయని తెలిపారు. దీంతో గంజాయి అమ్మకం ద్వార అధికంగా డబ్బును సంపాదించవచ్చని తలచి వీరిద్దరూ 3 నెలల క్రితం వీరి చిన్నాన్న కుమారుడు గోపాల కృష్ణ, పెద్దవడుగూరు మండలం లక్ష్మంపల్లికి చెందిన అమర్నాథ్, అనంత పురం నందమూరినగర్‌కు చెందిన పిన్నమ్మ కుమారుడు పత్తిపాటి రవితేజతో కలిసి గుర్తుతెలియని వ్యక్తుల వద్ద గంజాయిని కోనుగోలు చేసి జిల్లాల్లోని గుంతకల్లు ప్రాంతంలో విక్రయిస్తూ అధికంగా డబ్బును సంపాది స్తున్నారని తెలియజేశారు. గత నెల 24న వాందరూ కలిసి ఏపి05 డివై 5993 నెంబర్ గల బ్రీజా కారులో విశాఖపట్టం వెళ్ళి ఈనెల 3న గంజాయిని పాళ్యంకు తీసుకొచ్చి ఎవరికీ తెలియకుండా తమ్మినేని శివ కుమార్ ఇంటి సమీపంలోని తన కళ్ళెందొడ్డి దిబ్బలో దాచి పెట్టారన్నారు. తీసుకొచ్చిన గంజాయిని ఎవరికైనా విక్రయిద్దామని ఈరోజు బ్రీజా కారులో పట్టణ శివారు ప్రాంతం నీలూరు క్రాస్ జాతీయ రహదారి ప్రక్కన కంపచెట్ల వద్ద కొనుగోలు చేసే వారి కోసం ఎదురుచూస్తుండగా సిబ్బందితో వెళ్ళి తమ్మినేని శివకుమార్, గోపాల కృష్ణ, అమర్నాథ్, పత్తిపాటి రవితేజలను అదుపులోకి తీసుకుని 9 కేజీల 210 గ్రాముల గంజాయి, రూ.5 వేల నగదు,5 మొబైల్‌పోన్లు, 2 ద్విచక్రవాహనాలు, బ్రీజా కారును స్వాదీనం చేసుకుని సీజ్ చేశామని కేసు నమోదు చేసుకుని అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరుచటం జరిగిందన్నారు. తమ్మినేని శివకుమార్ తమ్ముడు తమ్మినేని నందకుమార్ పరారీలో ఉన్నాడని త్వరలోనే పట్టుకుంటామన్నారు.

అసాంఘీక కార్యకళాపాలను పూర్తిగా నిర్మూలిస్తామని ఎక్కడూనా గంజాయి క్రయ విక్రయాలు జరుగుతున్నట్లు పోలీసులకు సమాచారం అందిస్తే చట్టపరమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటూ వారికి క్రయ విక్రయదారులు వారికి సహకరిస్తున్న వారందరినీ కఠినంగా శిక్షిస్తామని సిఐ రాజశేఖర్‌రెడ్డి హెచ్చరించారు.

# చోరీలకు చెక్ పెట్టండిలా..!

## - హిందూపురంలో వరుస చోరీలు - ఎల్.హెచ్.ఎం.ఎస్‌తో ఇంటికి రక్షణ

## - సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలి



హిందూపురం టౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త

పట్టణాల్లో నివసిస్తున్న ప్రజలు పండుగ వేళల్లో లేదా ఇతర పనుల మీద ఊర్లకు వెళ్లడం, బంధువుల ఇళ్లకు వెళ్లడం సర్వసాధారణమని అయితే ఇళ్లు విడిచి వెళ్లిన సమయంలో ఇంటిలో వున్న బంగారు, నగదు భద్రమేనా అన్న ప్రశ్న అందరిలో కలుగుతుందని అయితే స్మార్ట్‌గా ఆలోచించి చోరీలకు చెక్ పెట్టవచ్చని అదెలాగంటే లాక్డ్‌హౌస్ మానిటరింగ్ సిస్టం (ఎల్‌హెచ్‌ఎంఎస్). హిందూపురంలో ఈ మధ్యకాలంలో వరుస చోరీలు జరుగుతున్నాయి. దుండగులు వరుస చోరీలకు పాల్పడుతూ పోలీసులకు సవాళ్లు విసురు తున్నారు. ఈ ఏడాది మే 24న పట్టణంలోని దశరథ రామయ్యకాలనీలో నివాసం వుంటున్న పంచాయతీ కార్యదర్శి సుబాషిని ఇంటిలో చోరీ జరిగి ంది, జూలై 26వతేదీన పట్టణంలోని నానెప్పనగర్‌లో స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా సర్వీస్ పాయింట్‌లో చోరీ జరిగింది, ఇటీవల ఆగస్టు 5వతేదీ పట్టణంలోని దశరథ రామయ్యకాలనీలో నివాసం వుంటున్న రిటైర్డ్ డిఎస్‌పి గిరిధర్ ఇంటిలో లేని సమయంలో దుండగులు చొరబడి చోరీకి పాల్పడ్డారు. మూడు నెలల వ్యవధిలో ఒకే ప్రాంతంలో మూడు చోరీలు జరగడం పట్టణ ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తోంది. ఎస్‌బిఐ సర్వీస్ పాయింట్, రిటైర్డ్ డిఎస్‌పి గిరిధర్ ఇంటిలో జరిగిన చోరీల్లో ఫింగర్ ప్రింట్స్ మ్యాచ్ అయినట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్ పోలీసుశాఖ లాక్డ్‌హౌస్ మానిటరింగ్ సిస్టంను ప్రవేశపెట్టి సంవత్సరాలు గడుస్తున్నా ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహన లేక వాటిని సద్వినియోగం చేసుకోలేకపోతున్నారని లాక్డ్‌హౌస్ మానిటరింగ్ సిస్టంను సద్వినియోగం చేసుకుంటే చోరీలకు చెక్ పెట్టవచ్చని పోలీసులు అంటుకున్నారు.

**లాక్డ్‌హౌస్ మానిటరింగ్ సిస్టం ఎలా పనిచేస్తుందంటే :**

ఈ సౌకర్యాన్ని పొందాలంటే గూగుల్ ప్లే స్టోర్ ద్వారా ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. డౌన్‌లోడ్ చేశాక పేరు చిరునామా చరవాణి నెంబర్ ఇచ్చి లాగిన్ అవ్వాలి. వివరాలతో ఇతర ప్రాంతాలకు వెళుతున్నట్లు సంబంధిత పోలీసులకు పూర్తిస్థాయి సమాచారం ఇవ్వాలి. ఏఏ రోజుల్లో ఇంటికి రక్షణ కావాలో తెలియచేయాలి. తద్వారా పోలీసులు వైర్‌లెస్ కెమెరా అమర్చి యుపిఎస్‌తో పాటు డేటా కార్డును దానికి అనుసందానిస్తారు. ఈ క్రమంలో ఇంటిలోకి ఎవరైనా వస్తే ఆ కదలికల ఆధారంగా వెంటనే పోలీసుస్టేషన్‌తో పాటు ఇంటి యజమానికి సమాచారం వెళుతుంది.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు :**

లాక్డ్‌హౌస్ మానిటరింగ్ సిస్టం కోసం కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఇంటిలో వెలుతురు వుండేటట్లు ఏదో ఒకచోట విద్యుత్ బల్బులు వెలిగి వుండేలా చూడాలి. యుపిఎస్ విద్యుత్ లేకుండా కొన్ని గంటలు మాత్రమే పనిచేస్తుంది, ఎక్కువ రోజుల ఈ సౌకర్యాన్ని పొందాలనుకునేవారు ఈ విషయంపై అవగాహన కలిగి వుండాలి. చరవాణికి సంక్షిప్తం రూపంలో హెచ్చరిక వస్తే వెంటనే అప్రమత్తమవ్వాలి.

**సమాచారం అందిస్తే చాలు :** ఇళ్లు విడిచి వెళుతున్నప్పుడు సంబంధిత పోలీసుస్టేషన్లకు సమాచారం అందిస్తే చాలు. పోలీసులు స్పందించి ఎల్‌హెచ్‌ఎంఎస్ సౌకర్యాన్ని ఉచితంగా అందిస్తారు. పండుగ వేళల్లోనే కాకుండా మామూలు రోజుల్లో ఎప్పుడైనా లాక్డ్‌హౌస్ మానిటరింగ్ సిస్టంను సద్వినియోగం చేసుకోవచ్చని పోలీసులు తెలుపుతుకున్నారు.

**ఎల్‌హెచ్‌ఎంఎస్ సేవలను సద్వినియోగం చేసుకోండి : డిఎస్‌పి**

లాక్డ్‌హౌస్ మానిటరింగ్ సిస్టం సేవలను హిందూపురం పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హిందూపురం డిఎస్‌పి కన్జక్షన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా ఇళ్లకు తాళం వేసి ఊర్లకు వెళ్లే వారు ముందుగా సంబంధిత పోలీసుస్టేషన్‌లో సమాచారం అందిస్తే వారి ఇంటిలో కెమెరాలను ఏర్పాటు చేసి మానిటరింగ్ చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం హిందూపురం పట్టణానికి సంబంధించి 8 కెమెరాలు అందుబాటులో వున్నాయని వీటి సంఖ్య మరింత పెంచుతామన్నారు. ప్రజలు లాక్డ్‌హౌస్ మానిటరింగ్ సిస్టంను సద్వినియోగం చేసుకోవాలని వీటి ద్వారా చోరీలను నివారించవచ్చని డిఎస్‌పి తెలిపారు.

# అదనపు పోలీస్ సిబ్బందిని నియమించండి

## - హోం మంత్రిని కోరిన మాజీమంత్రి పల్లె

శ్రీసత్యసాయి జిల్లా, ఆగస్టు 07, ప్రభాతవార్తప్రతినిధి:

ప్రపంచ వ్యాప్తంగా ఆధ్యాత్మిక కేంద్రంగా విశిష్ట గుర్తింపు ఉన్న పుట్టపర్తిలో పోలీస్ వ్యవస్థను పటిష్టం చేసే దిశగా అదనపు పోలీస్ సిబ్బందిని నియమించాలని మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి హోం మంత్రి వంగలపూడి అనితను కోరారు. ఈ మేరకు బుధవారం విజయవాడలోని హోంమంత్రి కార్యాలయం నందు పల్లె హోం మంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో పోలీస్ సిబ్బంది తక్కువగా ఉన్నారని, నియోజకవర్గంలోని అన్ని పోలీస్ స్టేషన్‌లకు వాహనాలు లేవని, హోంమంత్రి దృష్టికితీసుకెళ్ళడం జరిగిందన్నారు. కావున నియోజకవర్గంలోని అన్ని పోలీస్ స్టేషన్‌లకు నూతన వాహనాలను కేటాయించడంతో పాటు అదనపు సిబ్బందిని కేటాయించాలని కోరడం జరిగిందన్నారు. అలాగే టిడిపి కార్యాలయంనందు మంత్రి నారాయణతో పాటు మాజీమంత్రులు జవహార్, పల్లె రఘునాథ్ రెడ్డిలు టిడిపి, కార్యకర్తలు, నాయకుల నుండి ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందన్నారు. టిడిపి కార్యకర్తల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్‌బాబులు ప్రత్యేకంగా దృష్టి సారించారని, కార్యకర్తలకు టిడిపి ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు.

# బిరబిరా పరుగులిడుతున్న కృష్ణమ్మ..!



హంద్రీనీవా ప్రధాన కాలువలో ప్రవహిస్తున్న కృష్ణా జలాలు

**( మొదటి పేజీ తరువాయి )** కొందరు రైతులు భూములను బీడుకు పెట్టుకోలేక లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టుకొని కాలువ నీటిని వాడుకొంటున్నారు. హంద్రీనీవా తొలిదశలో ఉరవకొండ నియోజకవర్గంలో 80వేల ఎకరాల ఆయకట్టుకు అధికారికంగా నీరు అందాల్సి ఉంది. అయితే పెండింగ్ పనుల పూర్తికు నిధుల కేటాయింపులు లేకపోవడంతో సంవత్సరాలు గడిచిపోతున్నా పనులు మాత్రం పూర్తీ కావడంలేదు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో పెండింగ్ పనులు పూర్తికు నోచుకోలేదు. ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా ఉరవకొండ వేదికగా నాడు ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఏడాదిలోనే హంద్రీనీవా పూర్తీ చేస్తామని ఇచ్చిన హామీ నెరవేరలేదు. రాష్ట్రంలో కొత్తగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2 నెలలు పూర్తీ అయింది. ఈ ప్రభుత్వమైనా డిస్ట్రిబ్యూటరీలు, పిల్లకాలువల పనులు పూర్తీచేసి నియోజకవర్గంలో ఆయకట్టుకు నీటిని అందించడానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించాల్సి ఉంది. అదేవిధంగా ఆమిద్యాల-రాకెట్ల గ్రామాల మధ్య 10వేల ఎకరాలకు నీటిని అందించే ఎత్తిపోతల పథకం పనులను కూడా పూర్తీ చేస్తే ఉరవకొండ ప్రాంతం సస్యశామలం అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.